జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## పలు పాలసీలకు కేబినెట్ పచ్చజెండా

- పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్
- జల్‌జీవన్ పనుల ఆలస్యంపై పవన్‌కల్యాణ్ ఫిర్యాదు
- వివిధ ప్రభుత్వ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం
- బియ్యం అక్రమ రవాణా అంశంపై చర్చ
- జల్ జీవన్ మిషన్ ఆలస్యం కావడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం





అమరావతి,మహానాడు:
పలు రంగాల్లో ప్రభుత్వ విధానాలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగినక్యాబినెట్ సమా వేశంలో ఆమోదం తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ, టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీ, ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ (4.0)లకు రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. మిగతా.. 2లో

అక్రమాల ఘనులు

# నెల్లూరు పెద్దారెడ్డి గారి 'మైకా'యస్వాహా!

- నెల్లూరు జిల్లాలో ఆ పెద్దాయనదే 'మైకా'యణం
- ఎగుమతులన్నీ ఆయన కంపెనీకే ఇవ్వాలట
- జగన్ జమానాలో టన్నుకు కప్పం వసూలు
- ఇప్పుడు అసలు ఎగుమతులపైనే నిషేధం
- తవ్వినా పెద్దారెడ్డి బినామీకే ఇవ్వాలట
- రెండేళ్ల తర్వాత ఫ్యాక్టరీ ప్రారంభిస్తారట
- అప్పటివరకూ మైకా ఎగుమతులపై అనధికార నిషేధం
- తవ్వినా పెద్దారెడ్డి బినామీకే అమ్ముకోవాలన్న ఆదేశం
- ఆయన బినామీ నెల్లూరు బెట్టింగ్‌రాజాగారట
- ఐదువేల కోట్ల ఆదాయంపై కన్ను
- చేతులెత్తేసిన మైనింగ్ మంత్రి
- మైనింగ్‌మంత్రి గారి పేషీ అధికారితో హైదరాబాద్‌లో ఓ వైసీపీ రెడ్డిగారి చెట్టపట్టాల్
- కన్నెర్ర చేస్తున్న కమ్మ వ్యాపారవర్గం
- 60 ఏళ్ల నుంచి వ్యాపారం చేస్తున్న వారినోట్లో మన్ను
- ఉడికిపోతున్న టీడీపీ నెల్లూరు సీనియర్లు
- ప్రత్యర్థులను ఏకం చేసిన 'మైకా'యణం
- మీడియా కథనాలతో పార్టీకి మాయని మచ్చ
- పార్టీ పరువు పోతోందన్న ఆందోళన

మహానాడు ఫోకస్




(మార్తి సుబ్రహ్మణ్యం)

**ఆయనకు ఆ జిల్లాలో పెద్దమనిషి అన్న పేరు. డబ్బులు ధారాళంగా ఖర్చు పెడతారని, చేతికి ఎముక ఉండదని కీర్తి. ఖర్చు పెట్టడమే తప్ప.. అందరిలా డబ్బులకు కక్కుర్తి పడరని, రాజకీయాల ద్వారా వచ్చే ఆదాయం ఆయన తాకరన్నది ఉధృతంగా సాగే మరో 'ప్రచారం'. ఆయనకు వేలకోట్ల వ్యాపార సామ్రాజ్యం ఉన్నందున, రాజకీయ వ్యాపారం ఆయనకేం కర్మ అన్నది చాలామందికి, ఆ పెద్దాయనపై ఉన్న ఒక ప్రగాఢ నమ్మకం. జగన్ జమానాలో జరిగిన ఎన్నికల్లో.. ఆ జిల్లాలో అసెంబ్లీ అభ్యర్థులందరికీ ఆయనదే పెట్టుబడి. జగన్‌తో కలసి భోజనం చేసే అతికొద్దిమందిలో ఆయనొకరు. ఎన్నికల ముందు ఆ పెద్దాయన పార్టీ మారారు. కారణం జగన్ చేసిన బాసలు మర్చిపోవడమే బాగానే ఉంది. సరే రాజకీయాల్లో పార్టీలు మారడం ఇప్పుడు సర్వసహజం అనుకోండి.**




ఇప్పుడు ఆ పెద్దాయన ఆ జిల్లాలోని మైకా గనులపై మనసు పడ్డారు. ఆ లాభసాటి వ్యాపారంపై హోల్‌సేల్ అనధికార హక్కులు పొందారు. మరి ఆయనేమో పెద్దమనిషి. నేరుగా ఈ వ్యాపా రంలో కనిపిస్తే బాగుండదు. పైగా అసలు డబ్బులు పట్టించుకోరన్న పేరు పోతుంది.

అందువల్ల కార్పొరేషన్‌లో ఎన్నికలముందు వరకూ.. వైసీపీలో ఓ వెలుగు వెలిగిన ఓ 'బెట్టింగ్‌రాజాగారికి, ఈ మైకా వ్యవహారాలు చూసుకోమని అప్పగించారు. అన్నట్లు సదరు 'బెట్టింగ్ రాజా'గారిని టీడీపీలోకి తీసుకువచ్చింది కూడా ఆ పెద్దాయనే. ఆ ప్రకారంగా తన శిష్యుడైన బెట్టింగ్ రాజాకు నాలుగు క్వారీలకు, పంచకల్యాణి గుర్రం కూడా ఈర్ష్యపడేంత వేగంతో అనుమతులు ఇప్పించేశారట.

దానితో మైకా గనుల తవ్వకాల ఎగుమతులపై, నెల్లూరు బెట్టింగ్ రాజాగారు అనధికార నిషేధం విధించారట. ఆ జిల్లాలో అంటే.. ఆ మూడు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న మైకా గనులు ఎవరు తవ్వినా, పెద్దాయన కంపెనీకే అమ్మాలట. లేకపోతే అసలు ఎగుమతులపై వేటు వేస్తున్నారట.

దీనితో మొన్నటి వరకూ ఎడమొఖం-పెడమొఖంగా ఉన్న ఆ జిల్లా సీనియర్లంతా, ఆ పెద్దాయనకు వ్యతిరేకంగా చేతులు కలిపారట. నెల్లూరు బెట్టింగ్ రాజా సదరు నెల్లూరు పెద్దారెడ్డికి బినామీ అన్న విషయం ఇప్పుడు జిల్లాలోని పార్టీ వర్గాలకు తెలిసిపోయిందట. గమ్మతేమిటంటే.. జగన్ జమానాలో దీని అక్రమ ఎగుమతులపై దీక్షలు చేసిన టీడీపీనే.. ఇప్పుడు 'నెల్లూరు పెద్దాయన' రూపంలో 'మైకా'యస్వాహా చేయడం విచిత్రం. ఇదీ నెల్లూరులో ఓ పెద్దారెడ్డిగారి లేటెస్టు 'మైకా'యణం!

నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి, గూడూరు, సర్వేపల్లి నియోజక వర్గాల్లో మైకా క్వార్జ్ గనులు విస్తరించి ఉన్నాయి. అంటే సైదాపురం రావూరు, గూడూరు ప్రాంతాల్లో మిగతా.. 8లో




02 ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం!




03 కేసీఆర్‌తో టచ్‌లో కాంగ్రెస్ సీనియర్లు



03 హామీలు అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్



03 తాజ్‌మహల్‌కు బాంబు బెదిరింపు



04 సంజయ్‌పై సస్పెన్షన్ వేటు



05 కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

కిషన్ రెడ్డీ.. నువ్వు మూసీలో పడుకున్నా.. మునిగి ఆత్మహత్య చేసుకున్నా..

## ప్రక్షాళన చేసి తీరుతాం

- నిధులు తెస్తారా? గుజరాత్‌కు వలస వెళతారా?
- మోదీ నుంచి లక్షన్నర కోట్లు తెస్తే పరేడ్ గ్రౌండ్ లో మీకు సన్మానం చేస్తా.
- మోదీని తీసుకొచ్చి మూసీని చూపించు
- హైదరాబాద్ మరో ఢిల్లీ కావాలనా?
- మోదీ గుజరాత్‌కి గిఫ్ట్ సిటీ తీసుకుపోయిండు
- నువ్వు తెలంగాణకు ఏం గిఫ్ట్ తెచ్చినవ్?
- కిషన్ రెడ్డీ...పేదలపై మొసలి కన్నీరు కార్చొద్దు
- 141 ప్రాంతాల్లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్
- రియల్ ఎస్టేట్ ఆదాయం పెరిగింది
- మోదీ కంటే మంచి పేరు వస్తుందనే కిషన్ రెడ్డి మా కాళ్లల్లో కట్టెలు
- "హైదరాబాద్ రైజింగ్" సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్,మహానాడు:
విశ్వనగరంగా హైదరాబాద్ తీర్చిదిద్ది, న్యూయార్క్ లాంటి నగరాలతో సమానంగా నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజలు ఏకోన్ముఖమై రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకుని ఇవ్వాళ్టికి ఏడాది. వచ్చే ఏడాదికి భవిష్యత్ ప్రణాళికలు మనం సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ అంటే రాష్ట్రానికే కాదు..ప్రపంచంలోనే ఒక గుర్తింపు ఉంది. హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ. నగరంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కృష్ణా జలాలనే కాదు. గోదావరి జలాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌ది. మిగతా.. 2లో



## భద్రతా చర్యలు, నేర నియంత్రణలో డ్రోన్ల వినియోగం పెంచాలి

- ప్రభుత్వ విభాగాల్లో విస్తృతంగా వాడాలి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- సచివాలయంలో మల్టీపర్పస్ డ్రోన్ డెమోని పరిశీలించిన సీఎం

అమరావతి: భద్రతా చర్యలు, నేరాల నియంత్రణకు డ్రోన్లను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో బెంగళూరుకు చెందిన ఓ ప్రైవేటు సంస్థ తాము రూపొందించిన మల్టీ పర్పస్ డ్రోన్ల మిగతా.. 2లో

## 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్'లో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం

- ఎంఎస్‌ఎంఈలుగా స్వయం సహాయక సంఘాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి,మహానాడు:
'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను



ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు. ఏడాదికి రూ. లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును 'నాన్ లాక్‌పతి'గా, రూ. లక్ష నుంచి రూ. 10 లక్షలు వరకు 'లాక్‌పతి', మిగతా.. 2లో




## హరీష్‌రావుపై ఫోన్‌ట్యాపింగ్ కేసు

- తన ఫోన్ ట్యాప్ చేయించారని కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు
- పరిశీలించి కేసు నమోదు చేసిన పంజగుట్ట పోలీసులు

హైదరాబాద్,మహానాడు:
తెలంగాణ రాజకీయాల్లో కుదుపు. బీఆర్ఎస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న మాజీ మంత్రి హరీష్‌రావు ట్రబుల్‌లో పడ్డారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో తాజాగా ఆయనపై కేసు నమోదయింది. ఆయన సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ కొద్దిరోజుల క్రితం హరీష్‌రావుపై చేసిన ఫిర్యాదు ఆధారంగా తాజాగా పంజగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని పంజాగుట్ట మిగతా.. 2లో

## జగన్.. ఒక బెజ్జాల పూడ్చివేత కేసు!

- సీబీఐ కేసు అయ్యేదీ కాదు.. పొయ్యేదీ కాదు

(బోయపాటి రమేష్)

జగన్ గారి కేసులు జాప్యం జరగడానికి కారణం చార్జి ఫైల్ సంక్లిష్టం కావడమా ?

70 మంది నిందితులు , 16 వేల పేజీల చార్జిషీటు ఓకె టన్ను సాక్ష్యాధారాలు చెప్పే దస్తావేజులు , కొన్ని వందల మంది సాక్షులు ....

ఇది ఒకరకంగా దొమ్మి కేసులా వుంది .

దొంగ ఒకేచోట దొంగతనం చేసినట్టుగా కాకుండా దొంగల ముఠా వూరిని దోపిడీ చేసినట్టుగా వుంది అందుకే ఈ విచారణలు డిశ్చార్జ్ పిటిషన్లు.

దానికి తగ్గట్టు.. మన న్యాయస్థానాల సూత్రం ఎందరు అవినీతిపరులు తప్పించుకున్నా ఒక నీతి పరుడికి శిక్ష పడకూడదు అనే న్యాయసూత్రం. అందుకే A 10 డిశ్చార్జి పిటిషన్ వేస్తాడు. అది విచారించి ఆ పిటిషన్ కొట్టి వేసే దానికి షుమారు 6 నెలలు.

కోర్టు రిజిస్ట్రార్‌ను మేనేజ్ చేస్తే బెంచి మీదకు రాకుండా చేసే అవకాశం వుంది. మరో 6 నెలలు తర్వాత A9... A8.....A7. ఇలా ఒక్కొక్కరు విడివిడిగా వేస్తారు 10ఐ8:80 నెలలు అంటే షుమారు 7 నెలలు.



ఆ తర్వాత హై కోర్టు... ఇక్కడా ఇదే తతంగం.

ఆ తర్వాత సుప్రీం కోర్టు ... ఇక్కడా అదే తతంగం.

ఈ లోగా జడ్జీలు పదవీ విరమణ. బహుశా 3,4 జడ్జీలు పదవీ విరమణ చేసి ఉంటారు . ఇలా కుండకు బెజ్జాలు వేయడానికి నిపుణులైన లాయర్లు ఉండనే వున్నారు. ఆ బెజ్జాల పూడ్చివేతకు ప్రభుత్వాలు ఎలా సహకరిస్తాయి అనేది రాజకీయ అవగాహన వుండే వారికి తెలుసు .

కోర్టులు చింపుతాం. చీరేస్తం అని అరిచినప్పుడు.. మన మీడియా ఓహ్ అంటూ పుంఖాను పుంఖాలుగా వార్తలు. కొద్ది రోజులకు ఈ మీడియా పేపర్లు వేరుసనక్కాయల పొట్లాటలకు. ఇలా భేతాళ కథ లాగా సాగుతూనే ఉంటుంది.

ఎన్డీఏ ప్రభుత్వం అయిన యూపీఏ ప్రభుత్వం అయిన అవినీతి అక్రమాల ఉద్యోగులు, లొసుగుల చట్టాలు వున్నంత కాల చేతినిండా డబ్బు వుంటే ఏమి కాదు. పేదవాడి ఆసుపత్రికి పోతే ఒక్కరోజులో రోగి చనిపోతే అదే కార్పొరేట్ హాస్పిటల్ వారు ఆక్సిజన్ , వెంటిలేటర్ ల మీద చాలా కాలం బతికిస్తారు . డబ్బు అయిపోతే నో డాక్టర్లకు విసుగు చిరాకు పుడితే అప్పుడు చచ్చినట్టు ప్రకటిస్తారు.కాబట్టి సీబీఐ కేసులు ఎప్పటికీ తెగవు అని అర్ధం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ బుధవారం 04, డిసెంబర్ 2024 ॥



## అమరావతి నిర్మాణానికి రూ.1 కోటి విరాళం!

### ఇందుపల్లికి చెందిన విజయలక్ష్మి ఔదార్యం



**అమరావతి, మహానాడు:** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం, ఇందుపల్లికి చెందిన కోగంటి ఇందిరాదేవి కుమార్తె పి.విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1 కోటి విరాళంగా అందించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ మేరకు చెక్కును ఇచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో నివాసం ఉంటున్న విజయలక్ష్మి అమరావతి నిర్మాణంలో తాము సైతం భాగస్వాములం కావాలనే ఉద్దేశంతో రూ.1 కోటి విరాళంగా ఇచ్చామన్నారు. తమ తల్లి ఇందిరాదేవికి పేరిట ఆవిడ కోరిక నెరవేర్చేందుకు హైదరాబాద్‌లో తమకున్న స్థలాన్ని అమ్మి విరాళం ఇస్తున్నట్టు విజయలక్ష్మి చెప్పారు. విజయలక్ష్మి త్యాగ నిరతిని, స్ఫూర్తిని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు. స్థలం అమ్మి తల్లిపేరిట రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన విరాళం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. కోగంటి ఇందిరాదేవి గతంలో సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్‌గా ఉన్నారు. గతంలో విజయనగరంలో గోశాలకు విజయలక్ష్మి, ఇందిరాదేవి విరాళాలు ఇచ్చారు. విజయలక్ష్మి రూ.1 కోటి విరాళం చెక్కును తమ బంధువైన కె.రవీంద్రకుమార్‌తో కలిసి ముఖ్యమంత్రికి అందజేశారు.



### భద్రతా చర్యలు, నేర నియంత్రణలో

## డ్రోన్ల వినియోగం పెంచాలి

**మొదటి పేజీ తరువాయి..**

డెమోని సీఎం ముందు ప్రదర్శించింది.

ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఎన్ని వాహనాలున్నాయి, అక్కడ తీసుకోవాలన్సిన చర్యలు ఏంటీ, భద్రతకు సంబంధించి ఆయా మార్గాల్లో ఉన్న లోటుపాట్లను ఈ డ్రోన్లను రియల్ టైమ్ లో అంచనావేసి చేరవేస్తాయని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. జన రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఈ డ్రోన్ల ద్వారానే పబ్లిక్ అనౌన్స్‌మెంటు కూడా చేసి రద్దీని నియంత్రించ వచ్చని తెలిపారు.



ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రవాణ సదుపాయాలు లేని ప్రాంతాల్లో ప్రజలకు డ్రోన్ల ద్వారా మందులు చేరవేయాలన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీలో డ్రోన్ల వినియోగం పెంచి ఆ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగవడానికి, దోమల నియంత్రణకు మందుల పిచికారికి పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అడవుల్లో కార్చిచ్చు లాంటి ప్రమాదాలను డ్రోన్ల ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రోన్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో కూడా అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో డ్రోన్ల వినియోగం విస్తృతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, పెట్టుబడులు మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్'లో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి..**

రూ.10 లక్షలు పైన సంపాదిస్తే 'మైక్రో', రూ.50 లక్షలు కన్నా అధికంగాఆదాయం వస్తే'స్మాల్', రూ.కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే 'మీడియం' కేటగిరీలుగా విభజించాలన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సెర్ప్, మెప్మా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

### లక్ష ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్లు లక్ష్యం

స్వయం సహాయక సంఘాలను ఎంఎస్ఎంఈలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలన్నారు. డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులకు శిక్షణ అందించాలని చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయమార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలన్నారు.

## హరీష్‌రావుపై ఫోన్‌ట్యాపింగ్ కేసు

మొదటి పేజీ తరువాయి..

పోలీసులకు చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కేసు నమోదు చేశారు. సెక్షన్ 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదైంది.గతంలో హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసులో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీకి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు.

హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసీపీ ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలించి విచారణ చేశారు.

ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నర పాటు పోలీసులు విచారణ జరిపి.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిపారు.

అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని, లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారని.. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, తాము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూఅప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు బెదిరింపులకు దిగారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసి పోరాటం చేస్తున్నానని, న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేసి పోరాటం చేస్తానని చక్రధర్ గౌడ్ పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మోడల్ ఫలితమే ఈ జాతీయ అవార్డు!

- విద్యాశాఖ, సమగ్రశిక్షా, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కృషికి తగిన గుర్తింపు
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఏపీకి గర్వకారణం
- అభినందనలు తెలిపిన మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** విద్యావ్యవస్థలో దేశానికే దిక్సూచిలా నిలిచే ఆంధ్ర మోడల్ సత్ఫలితాలకు ఈ జాతీయ అవార్డు నాంది పలికిందని మానవవనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో మంగళవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగ సాధికారత విభాగం (దివ్యాంగ జన్) ఆధ్వర్యంలో జరిగిన 'నేషనల్ అవార్డ్స్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ 2024' కార్యక్రమంలో భాగంగా




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బెస్ట్ స్టేట్ ఇన్ ఇంప్లిమెంటింగ్ ది రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ యాక్ట్ అవార్డును సాధించడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. విద్యాశాఖ, సమగ్ర శిక్షా దిశానిర్దేశంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ విభాగం చేసిన కృషికి తగిన గుర్తింపు లభించిందని ప్రశంసించారు. దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ విద్యా విధానం, ఇంటర్నెట్ ఆధారిత టూల్స్ ద్వారా సమానమైన విద్యా



అవకాశాలను అందించేందుకు కృషి చేసి అవార్డు సాధించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ విభాగాన్ని అభినందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా ఏపీ తరఫున అవార్డు అందుకున్న సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలిపారు.

# పలు పాలసీలకు కేబినెట్ పచ్చజెండా

**మొదటి పేజీ తరువాయి..**

పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను క్యాబినెట్ ఆమోదించింది. హోమియోపతి, ఆయుర్వేద ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు కూడా నేటి సమావేశంలో ఆమోదం లభించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలు, ఇంటిగ్రేటెడ్ టూరిజం పాలసీ, క్రీడా విధానంలో మార్పులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీలో బియ్యం అక్రమ రవాణా అంశం కూడా చర్చించారు. ప్రభుత్వానికి ఈ మాఫియా సవాల్ గా మారిందని, దీనికి అడ్డుకట్ట వేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. కాకినాడ పోర్టులో అరబిందో సంస్థ 41 శాతం వాటాను లాగేసుకుందని ఆరోపించారు. ఆస్తులు గుంజుకోవడం వైసీపీ హయాంలో ట్రెండ్ గా మారిందని వ్యాఖ్యానించారు. ఇక, కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ పథకం రాష్ట్రంలో అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుండడం పట్ల చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ వంటి ప్రాధాన్య పథకం ఇంకా డీపీఆర్ స్థాయిని దాటకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, తాగునీటి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కూడా మాట్లాడారు. జల్ జీవన్ మిషన్ ను ఏపీ సద్వినియోగం చేసుకోవడంలేదని ఢిల్లీలో కూడా చెప్పుకుంటున్నారని వెల్లడించారు.

అధికారుల ఉదాసీనత వల్లే ఈ పథకం ఆలస్యమవుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా ఈ పథకంపై స్పందించారు. ఇది అందరికీ చేరువయ్యే భారీ ప్రాజెక్టు అని... దీన్ని మిషన్ మోడ్ లో ముందుకు తీసుకెళ్లడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని స్పష్టం చేశారు.

# కిషన్ రెడ్డీ.. నువ్వు మూసీలో పడుకున్నా.. మునిగి ఆత్మహత్య చేసుకున్నా.. ప్రక్షాళన చేసి తీరుతాం

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ ముందుచూపుతో వ్యవహరించడం వల్లే హైదరాబాద్ నగరంలో తాగు నీటి సమస్య పరిష్కారమైంది. హైదరాబాద్ కు మెట్రోను తీసుకొచ్చేందుకు ఆనాడు కేంద్రమంత్రిగా జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ కృషి వల్లే హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు వచ్చాయి. రూ.35 వేల కోట్లతో 360 కి.మీ తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించబోతున్నాం.

రీజనల్ రింగ్ రోడ్డు నుంచి రేడియల్ రోడ్లు నిర్మించి నగరాన్ని మరింత అభివృద్ధి చేయనున్నాం.. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ లో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన



చేస్తోంది. 40 నుంచి 50వేల ఎకరాల్లో ప్రపంచంలోని అంతర్జాతీయ నగరాలకు ధీటుగా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. బీఆరెస్ పదేళ్ల పాలనలో ట్యాంక్ బండ్ ను మురికి కూపంగా మార్చారు.

ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తానని ప్రజలను మోసం చేశారు. పదేళ్లలో నగరానికి కావల్సిన శాశ్వత అభివృద్ధిని గత ప్రభుత్వం విస్మరించింది. ఢిల్లీ నగరం పూర్తిగా కాలుష్యమయమైంది. ముంబైలో వరదలు వస్తే నివసించలేని పరిస్థితి. చెన్నైలోనూ వరదలు వస్తే గందరగోళ పరిస్థితి.

బెంగుళూరులో గంటలకొద్దీ ట్రాఫిక్ లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఇక కలకత్తాలో ఉన్నన్ని సమస్యలు ఎక్కడా లేవు. దేశంలో ఏ నగరాన్ని చూసినా సమస్యలమయమే. ఆ నగరాల నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్ నగరం అలా మారకుండా జాగ్రత్త పడాలి.

అందుకే హైదరాబాద్ నగరంలో మూసీ పునరుజ్జీవనం జరగాలి. నగరంలో వరదల నియంత్రణకు రోడ్లపై వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మిస్తున్నాం. నగరంలోని 141 ప్రాంతాల్లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని అధికారులకు ఆదేశించాం. ఎంత మంది ఎంత విష ప్రచారం చేసినా,

రియల్ ఎస్టేట్ పడిపోయిందని ప్రచారం చేసినా మేం వెనక్కి తగ్గేది లేదు.

ఏప్రిల్ 1 , 2023 నుంచి నవంబర్ 30, 2023 వరకు మీరు గమనించండి. మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఏప్రిల్ 1, 2024 నుంచి నవంబర్ 30, 2024 వరకు మా పాలనకు తేడా చూడండి. మా పాలనలో 29 శాతం ఎక్కువ అభివృద్ధి జరిగింది.



రియల్ ఎస్టేట్ ఆదాయం పెరిగింది తగ్గలేదు. ఇది మా నిబద్ధతకి నిదర్శనం.హైడ్రా చెరువుల ఆక్రమణ దారుల గుండెల్లో గుబులు పుట్టించింది.

మూసీ వద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. మోదీ కంటే మంచి పేరు వస్తుందనే కిషన్ రెడ్డి మా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. నువ్వు మూసీలో పడుకున్నా.. మూసీలో మునిగి ఆత్మహత్య చేసుకున్నా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. మీకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి మూసీ ప్రక్షాళనకు రూ.25 వేల కోట్లు నిధులు తీసుకురా.

కిషన్ రెడ్డీ...పేదలపై మొసలి కన్నీరు కార్చొద్దు.. చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి రూ.10వేల కోట్లు తీసుకురా భూమి నేను చూపిస్తా. పేదలకు మంచి అపార్ట్ మెంట్స్ కట్టిద్దాం.మంచి భవిష్యత్ ఇద్దాం. మోడీ గుజరాత్ కి గిఫ్ట్ సిటీ తీసుకుపోయిండు. నువ్వు తెలంగాణకు ఏం గిఫ్ట్ తెచ్చినవ్? రెండో సారి కేంద్రమంత్రి అయిన నువ్వు రాష్ట్రానికి ఏం నిధులు తీసుకొచ్చినవ్? సమాధానం చెప్పాలి.

నగరంలో మెట్రో విస్తరణకు రూ.35వేల కోట్లు అవసరం ఉంది.. మీరు ఎన్ని నిధులు తెస్తారో చెప్పండి. గుజరాత్ మెట్రోకు, చెన్నైకి మెట్రో కు నిధులు ఇచ్చారు.. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఎందుకు ఇవ్వరు..? హైదరాబాద్ కు తాగు నీటికి కోసం గోదావరి జలాల తరలించడానికి రూ.7వేల కోట్లు కావాలి. కేంద్రం నుంచి నువ్వు ఎంత తెస్తావ్?

రీజనల్ రింగ్ రోడ్డుకు, రేడియల్ రోడ్లకు రూ.50 వేల కోట్లు కావాలి... కేంద్రం నుంచి నువ్వు ఎన్ని నిధులు తెస్తావ్? నితిన్ గడ్కరీ దగ్గర మన ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయి.. మీరు ఎన్ని నిధులు ఇప్పిస్తారో జవాబు చెప్పాలి. మోడీ గుజరాత్ కు తీసుకెళుతుంటే గుడ్లు అప్పగించి చూస్తారా?

మూసీలో పడుకోవడం కాదు...మోదీని తీసుకొచ్చి మూసీని చూపించు... పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో. మూసీ అభివృద్ధి ఎందుకు అడ్డుకుంటున్నారు? హైదరాబాద్ మరో ఢిల్లీ కావాలనా? మనం ఈ మురికి కూపంలో మగ్గాల్సిందేనా? తెలంగాణ ప్రజలు ఒకసారి ఆలోచన చేయండి. లక్షన్నర కోట్లతో హైదరాబాద్ నగరం అద్భుతమైన నగరంగా మారుతుంది.

ప్రపంచం పెట్టుబడులకు హైదరాబాద్ వేదిక కావాలంటే ఇవన్నీ జరగాలి. ఇవన్నీ జరగాలంటే కేంద్రం సహకరించాలి. కిషన్ రెడ్డీ.. మీరు నిధులు తెస్తారా? గుజరాత్ కు వలస వెళతారా?తేల్చుకోండి. మూసీ ప్రక్షాళనకు మీ దగ్గర ఉన్న యాక్షన్ ప్లాన్ ఏంటో చెప్పండి. హైదరాబాద్ లో మెట్రో విస్తగరణకు నిధులు ఎన్ని తెస్తారో చెప్పండి. హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్స్ నిర్మాణానికి మీరు తెచ్చే నిధులు ఎన్ని? కేంద్ర మంత్రిగా మీ ప్రతిపాదనలు ఏంటో ప్రజలకు చెప్పు.

మేం ఏం చేసినా అడ్డుకుంటా మంటున్నారు. ఆరు నెలలు నేను ఊరుకుంటా. నువ్ ఏం చేస్తావో చెప్పు. మాకు ఎలాంటి భేషజాలు లేవు... నగర అభివృద్ధికి మోదీ నుంచి లక్షన్నర కోట్లు తెస్తే పరేడ్ గ్రౌండ్ లో మీకు సన్మానం చేస్తా.

బీఆరెస్ , బీజేపీకి నేను ఈ వేదికగా పిలుపునిస్తున్నా. మీ పాలసీ డాక్యుమెంట్ తీసుకురండి. తండ్రీ, కొడుకులుపాలసీ డాక్యుమెంట్ తెలంగాణ సమాజానికి చూపండి. సహేతుకమైతే నూటికి నూరు శాతం మీ ప్రతిపాదనతో ముందుకెళ్తాం. ఇద్దరు గూడుపుఠానితో అడ్డుకోవాలని చూస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాం. బీఆరెస్, బీజేపీ వాళ్ల డాక్యుమెంట్ ఇవ్వాలి. మేధావులు కూడా మీ సూచనలు ఇవ్వండి..

ఏడాది పూర్తయిన సందర్భంగా మన భవిష్యత్ ప్రణాళిక మనమే సిద్ధం చేసుకుందాం. గోదావరి జలాలు మూసీలో పారాలి. అప్పుడే నగరంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుంది. ఏది చేసినా అడ్డుకుంటామంటే కుదరదు. తప్పులు.. అప్పులు తప్ప గత ప్రభుత్వం చేసిందేం లేదు. మాపై కోపంతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను శిక్షించొద్దు.. నగర అభివృద్ధిని అడ్డుకోవద్దు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే బాధ్యత మేం తీసుకుంటాం.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం!

- ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని నిర్ణయం
- పండుగ వాతావరణంలో మెగా పిటిఎం నిర్వహణ
- చాగంటి సూచనలమేరకు నైతిక విలువలపై పాఠ్యాంశాలు
- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష

**అమరావతి, మహానాడు:**

రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరుశాతం, విద్యాప్రమాణాల మెరుగుదల కోసం మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం కల్పించడం ద్వారా డ్రాపౌట్స్ ను కొంతమేర తగ్గించే అవకాశం ఉందని చెప్పారు. ఇంటర్మీడియట్ లో వెనుకబడిన విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంక్ అందించాలని సూచించారు. సంకల్ప్ ద్వారా చేపట్టిన ఇంటర్ విద్యార్థుల ఎసెస్ మెంట్ ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ఆయా కళాశాల లెక్చరర్లు, సిబ్బందిని కేర్ టేకర్స్ గా నియమించాలని నిర్ణయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బాగా దెబ్బతిన్న చోట్ల మరమ్మతులు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ 7వతేదీన నిర్వహించే మెగా పేరెంట్-టీచర్ సమావేశాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. మంత్రులు, శాసనసభ్యులు వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనే మెగా పిటిఎం సమావేశాలకు హాజరు కావాలని అన్నారు. ఎటువంటి పార్టీ జెండాలు, హంగు, ఆర్భాటాలకు తావీయ వద్దని స్పష్టంచేశారు. బాపట్ల ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించే మెగా పిటిఎం నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు తాను కూడా హాజరుకానున్ననట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదల, మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని సమావేశంలో నిర్వహించారు. ఇందుకోసం 18 అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. 10వతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగుపర్చేందుకు 100రోజుల ప్రణాళికను అమలు చేయాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కెజి టు పిజి కరిక్యులమ్ ప్రక్షాళనపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే పాఠ్యాంశాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలని



అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో లైఫ్ స్కిల్స్, సామాజిక బాధ్యత పెంపొందించేలా పాఠ్యాంశాలు రూపొందించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నతనం నుంచే బాలలు, బాలికలు సమానమేనన్న భావన కలిగించేలా లింగ సమానత్వం, సివిక్ సెన్స్ పై అవగాహన పెంచాలని తెలిపారు. విద్యార్థులకు జపనీస్ మోడల్ లైఫ్ స్కిల్స్ ను అలవర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యకు గొడ్డలిపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జిఓ 117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని, ఈ సమావేశాలకు స్కూలు మేనేజ్ మెంట్ కమిటీలను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. స్కూలు మైదానాలను జాబ్ మేళాలకు మినహా ఎటువంటి కార్యకలాపాల నిర్వహణకు అనుమతి ఇవ్వరాదని మంత్రి స్పష్టంచేశారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
03
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024

## లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, ప్రశ్నించడం ఆపను

**ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగను**

**- మాజీ మంత్రి హరీష్ రావు**



హైదరాబాద్,మహానాడు: మిస్టర్ రేవంత్ రెడ్డి.. అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్ట బయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు, యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్ లో తప్పుడు కేసు పెట్టించినవు.

సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవు.పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవు.నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్ లో మరో తప్పుడు కేసు పెట్టించినవు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగను.

## రేవంత్.. ఆ 3వేల కోట్ల ఉద్యోగుల బకాయిలేవీ?

- కొండను తవ్వి ఎలుకను పట్టిన క్యాబినెట్ కమిటీ నివేదిక
- నిద్ర పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం
- 317 జీవో భాదితులకు న్యాయం చేయాలి
- మూడు వేల కోట్లకు పైగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వడం లేదు
- డీ ఏ లు ,పి ఆర్ సి పై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదు
- హెల్త్ కార్డుల ప్రస్తావన లేదు
- నక్సలైట్లు ఉండాలని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇపుడు ఎన్కౌంటర్లు చేస్తున్నారు
- బీఆర్ఎస్ నేతలు దేవీప్రసాద్ ,మన్నె గోవర్ధన్ రెడ్డి ,భుజంగ రావు

హైదరాబాద్, మహానాడు:
ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. ఎన్నికలపుడు కాంగ్రెస్ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదు. 317 జీవో ను అధికారం లోకి వచ్చిన 48 గంటల్లో నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. 317 జీవో పై వేసిన కేబినెట్ సబ్ కమిటీ ఆరునెలల తర్వాత ఇచ్చిన నివేదిక, కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఉంది. స్థానికత అంశాన్ని సబ్ కమిటీ పూర్తిగా విస్మరించింది. ఉద్యోగ సంఘాలు కూడా ఈ నివేదిక పై నిరసన తెలుపుతున్నాయి.ఖాళీలను బట్టే ఉద్యోగుల బదిలీలు ఉంటాయని సబ్ కమిటీ నివేదిక లో పేర్కొనడం హాస్యాస్పదం. 317 జీవో బాధితులు సీఎంఓ చుట్టూ తిరుగుతున్నా సీఎం అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదు.

వెంటనే లోపాలు సరిదిద్ది 317 భాదితులకు న్యాయం చేయాలి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా పని చేసిన మహేందర్ రెడ్డి ఇచ్చిన ప్రకటన, ఉద్యోగ నియామకాల పై బీ ఆర్ ఎస్ చేస్తున్న వాదనను బలపరుస్తోంది. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే తప్ప రేవంత్ రెడ్డి కొత్తగా చేసిందేమి లేదు.

ఉద్యోగుల డిమాండ్ల ను రేవంత్ ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదు. కనీసం రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు వాళ్ళకు దక్కాల్సిన



బెనిఫిట్స్ కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు. మూడు వేల కోట్లకు పైగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. డీ ఏ లు ,పి ఆర్ సి పై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదు.

హెల్త్ కార్డుల ప్రస్తావన లేదు.

మొదటి తారీఖుకు జీతాలు చాలా మంది ఉద్యోగులకు రావడం లేదు. ప్రభుత్వాన్ని ఎవరు బద్నామ్ చేయడం లేదు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలే రోడ్ల పైకి వస్తున్నారు. మీరిచ్చిన హామీలను నెరవేర్చినా మేము ఆందోళన చేస్తే ప్రజలే మమ్మల్ని తప్పుబడుతారు.

ప్రధాన ప్రతిపక్షం గా ప్రజా సమస్యలపై బీ ఆర్ ఎస్ నిలదీస్తూనే ఉంటుంది. ఎందుకు ఏడాది దినాన్ని సంబరంగా చేసుకుంటున్నారు? రేవంత్ ఈ ఏడాది లో తెచ్చింది పోలిసు రాజ్యమే ..ప్రజా పాలన కాదు. నక్సలైట్లు ఉండాలని ప్రతిపక్షం లో ఉన్నపుడు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇపుడు ఎన్కౌంటర్లు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని నిర్బంధాలు పెట్టినా మేము నిద్ర పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం.

## కేసీఆర్‌తో టచ్‌లో కాంగ్రెస్ సీనియర్లు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూసే ప్రసక్తే లేదు.
- రేవంత్ కోతల రాయుడు
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతును రేవంత్ తడిబట్టతో కోశారు
- కాంగ్రెస్ సీనియర్లు చాలా మంది కేసీఆర్‌తో టచ్‌లో ఉన్నారు
- ఎమ్మెల్యేలు కె .పి .వివేకానంద ,మాధవరం కృష్ణారావు

హైదరాబాద్,మహానాడు:
అన్ని వర్గాల ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో మోసం చేశారు ? ఏం సాధించారని విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నారని కాంగ్రెస్ ను రేవంత్ రెడ్డి ని ప్రశ్నిస్తున్నాం. కేసీఆర్ హాయం లో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాము.

చేతి వృత్తుల వారికి కేసీఆర్ అన్ని విధాలుగా అండగా ఉన్నారు. చేతి వృత్తుల వారు నేడు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. నాయి బ్రాహ్మణులకు కరెంటు చార్జీల్లో రాయితీ ఇవ్వక పోవడం తో వారు రోడ్ల పైకి వస్తున్నారు. మత్స్య సంపద పై ఆధారపడ్డ కుటుంబాలు నాలుగు లక్షల దాకా ఉన్నారు వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఏ సాయం అందడం లేదు

మత్స్య పారిశ్రామిక సంఘాల కు వంద శాతం సబ్సిడీ తో కేసీఆర్ పథకాలు ఇచ్చారు. చేపల ఉత్పత్తి 2200 కోట్ల రూపాయల నుంచి నుంచి 6200 కోట్ల రూపాయలకు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. చేప పిల్లలు కేసీఆర్ హాయం లో ఉచితంగా ఉచ్చేవారు. పని ముట్లు ఉచితంగా ఇచ్చారు కేసీఆర్

50 శాతం ఇస్తామన్న చేప పిల్లలు రేవంత్ ఇంకా ఇవ్వలేదు రేవంత్ కోతల రాయుడి గా మారారు. మత్స్య కార్మిక సంఘాలకు ఎన్నికలు జరగడం లేదు. కేవలం 12 జిల్లాల కే ఎన్నికలు జరిగాయి. మిగతా 21 జిల్లాలకు ఎన్నికలు నిర్వహించాలి. వాటికి ఎన్నికలు జరిగితేనే రాష్ట్ర స్థాయిలో చైర్మన్ ఎన్నికకు అవకాశం ఉంటుంది.

అన్నింటా రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తో ముందుకు సాగుతున్నారు. వెంటనే మత్స్య సంఘాలకు ఎన్నికలు జరపాలి ..వారికి రావాల్సిన సాయాన్ని వెంటనే అందించాలి. కుల వృత్తులకు రావాల్సిన వాటి పై ప్రభుత్వం స్పందించక పోతే బీ ఆర్ ఎస్ ఆందోళన బాట పడుతుంది.

చేయాల్సినవి చేయడం చేతకాక రేవంత్ డైవెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ప్రభుత్వానికి కావాల్సినంత టైం ఇచ్చాము ..ఇక ఊరుకోము. రేవంత్ అరాచక పాలన పై అసెంబ్లీ లో నిలదీస్తాం. గ్యారంటీలు ఇచ్చి అమలు చేయని వైనాన్ని అసెంబ్లీ లో లేవనెత్తుతాం. ఈ సీఎం పై కాంగ్రెస్ మంత్రులు ,ఎమ్మెల్యేలకే విశ్వాసం లేదు.రేవంత్ కు కాంగ్రెస్ పై పట్టు ఉంటే మంత్రి వర్గ విస్తరణ చేసే వారు.

కాంగ్రెస్ లో చేరిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేల గొంతు ను రేవంత్



తడిబట్టతో కోశారు. కాంగ్రెస్ సీనియర్లు చాలా మంది కేసీఆర్ తో టచ్ లో ఉన్నారు. ఎపుడు ఏం జరుగుతుందో తెలియదు. పోలీసు అధికారులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ నేతలు మా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలను వేధిస్తున్నారు. మా నేతల పై కావాలని కేసులు నమోదు చేస్తున్నారు. ఇది శాస్వతంగా ఉండే ప్రభుత్వం కాదని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూసే ప్రసక్తే లేదు.

బస్తీ దవాఖానాల్లో మందులు లేవు: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నా నియోజక వర్గం లోని బస్తీ దవాఖాన ల్లో పరిస్థితులను గమనించేందుకు ఈ రోజు పర్యటించాను. ఒక్క బస్తీ దవాఖానాల్లో మందులు లేవు. ఏడెనిమిది నెలలుగా బస్తీ దవఖానాల్లో మందులు లేవని డాక్టర్లు ,రోగులు చెబుతున్నారు. ఇది రేవంత్ ఏడాది పాలనకు అద్దం పడుతుంది.

ఇందుకేనా కాంగ్రెస్ వాళ్ళు పండగలు పబ్బాలు చేసుకునేది ? కాంగ్రెస్ ఎపుడ అధికారం లోకి వచ్చినా ప్రజలకు కష్టాలు తప్పవు. ఆరోగ్య మంత్రికి ప్రజల కష్టాలు పట్టడం లేదు. మేము కట్టిన ఫ్లై ఓవర్లకు రంగులు వేసి తమవిగా కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. stpలు మేము నిర్మిస్తే వారివిగా చెప్పుకుంటున్నారు. కరెంటు కోతలు కూడా నిత్య కృత్యం అయ్యాయి. బస్తీ దవాఖానాల్లో పరిస్థితులు మెరుగు పరచక పోతే బీ ఆర్ ఎస్ ఉద్యమానికి సిద్ధం అవుతుంది.

## తాజ్‌మహల్‌కు బాంబు బెదిరింపు

- పర్యాటక శాఖకు ఈ మెయిల్ ద్వారా బెదిరింపు
- బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు
- గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్

ఆగ్రా: భారత ప్రముఖ పర్యాటక ప్రదేశం, 17వ శతాబ్దపు స్మారక చిహ్నం తాజ్ మహల్‌కు బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. పర్యాటక శాఖకు ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్దకు బాంబ్ డిస్పోజల్ టీమ్‌లను, డాగ్ స్క్వాడ్స్‌ను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహించారు.

తాజ్ మహల్‌ను పేల్చివేస్తామని బెదిరింపు ఈ-మెయిల్ వచ్చిందని ఆగ్రా డీసీపీ సూరజ్ రాయ్ వెల్లడించారు. ఈ బెదిరింపు



మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

తాజ్ మహల్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువును గుర్తించలేదన్నారు. కాగా, బెదిరింపు మెయిల్ రాగానే పర్యాటకులను బయటకు పంపించి తనిఖీ చేశారు.

## తిరుమలలో విరిగిపడ్డ కొండ చర్యలు!

తిరుమల, మహానాడు:
తిరుమలలో కొండ చర్యలు విరిగిపడ్డాయి. మట్టి, బండరాళ్లు రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. రెండో ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అటు వైపు వెళ్లే ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే సమాచారం అందుకున్న టీటీడీ, ఫారెస్ట్ సిబ్బంది వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.







## హామీలు అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

- ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మహానాడు:
ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ప్రతినిధులు,బంజారా హిల్స్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నేత చిర్ర రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత ను కలిశారు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 500 రూపాయలు ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను 4,000 రూపాయలకి తెలంగాణ మొదటి సీఎం కేసీఆర్ పెంచారని ఎమ్మెల్సీ కవిత గుర్తుకు చేశారు..దివ్యాంగులకు దేశం లోనే అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గుర్తుకు చేసారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు అందించడం, దివ్యాంగుల సంక్షేమ బడ్జెట్ ను నాలుగు రెట్లు పెంచడం లాంటి అనేక గొప్ప కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు..

అయితే దివ్యాంగులకు 6,000 రూపాయల పెన్షన్ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్,ఏడాది దాటినా అమలు చేయకుండ మోసం చేసిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం RWPD 2016 చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని, దివ్యాంగులకు రిజర్వేషన్లను కూడా సరైన రీతిలో అమలు చేయడం లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.

దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, సబ్సిడీ రుణాలు, పెన్షన్ల పెంపు వంటి అంశాలపై అసెంబ్లీలో చర్చించాలని, తెలంగాణ దివ్యాంగుల సమైఖ్య సంఘం ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందజేసారు.

## తెలంగాణలో లౌకికత్వాన్ని కాపాడుకోవాలి

- సమాజాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- బీజేపీ విద్వేషానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది
- క్రిస్టియన్ సంఘాల నేతల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మహానాడు:
తెలంగాణ రాష్ట్రంలో లౌకికత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. లౌకిక వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తూనే ఉంటామని ప్రకటించారు. లౌకికత్వాన్ని పరిరక్షించడానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, భవిష్యత్తులోనూ అదే పంథాలో ముందుకెళ్తారని స్పష్టం చేశారు. కానీ ఏడాది కాంగ్రెస్ పాలనలో అనేక మతకల్లోలాలు జరిగాయని, ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితికి విఘాతం కలిగించారని ఆందోళన వ్యక్తం చేశారు.



మంగళవారం నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు సాల్మాన్ రాజ్ నేతృత్వంలో క్రిస్టియన్ సంఘాల నాయకులు కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణలో ఉన్న సామాజిక స్వరూపాన్ని, లౌకికతత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా దీనిపై చర్చ జరగాలని ఆకాంక్షించారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే, బీజేపీ ప్రోత్సహిస్తున్న విద్వేశానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

బీఆర్ఎస్ పార్టీ క్రిస్టియన్లకు అనేక రాజకీయ అవకాశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే క్రిస్టియన్లతో సహా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. చాలా విజన్ తో కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలన చేశారని తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో ప్రేయర్ పవర్ ఫౌండర్ శామ్ అబ్రహం, ఎల్బీ నగర్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు జేకబ్, మెడికల్ మిషన్ జవహార్ కెన్నిడి, కూకట్ పల్లి అసోసియేషన్ రేవరెండ్ ఇజ్రెల్, రెవరెండ్ దేవదానం, పాస్టర్ సాపా శ్రీనివాస్, పాస్టర్ అరవింద్, సాల్వేషన్ ఆర్మీ చర్చి మేజర్ ఫిలిప్ రాజ్, లెఫ్టినెంట్ హేమా సునీల్, తదితరులు ఉన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపునకు ఒత్తిడి

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి



చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో గంగపుత్ర సంఘం నేతలు కలిశారు. ఇటీవల తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు కులగణనపై నివేదిక ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీసీ మహిళలకు కోటా కల్పించాలని కూడా పోరాటం చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న బీసీ ఉద్యమాలకు కూడా తాము మద్ధతిస్తున్నామని అన్నారు. ఏ అంశాన్ని తీసుకున్న ఇప్పటి వరకు తాము వెనుకడుగు వేయకుండా పోరాటం చేశామని చెప్పారు. గతంలో తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటం చేసిందని గుర్తు చేశారు.

## పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది సంజీవని

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట,మహానాడు:
చిన్నపిల్లలకు గుండె సంబంధిత అన్ని శస్త్ర చికిత్సలు అందించే హార్ట్ సెంటర్‌గా కొండపాక సత్యసాయి సంజీవని కార్డియాలజీ, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మారనుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తెలిపారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌ను ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, కేవీ రమణాచారితో కలిసి హరీష్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, ఈ ఆస్పత్రిలో ఈ నెల 23వ తేదీన చిన్నారుల గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు ప్రారంభ మయ్యాయని హరీష్‌రావు తెలిపారు.



SAMASTA LOKAH SUKHINO BHAVANTU
SRI SATHYA SAI
SANJEEVANI HOSPITALS
Totally Free of Cost Child Heart Care

ఇప్పటి వరకు 18 మంది చిన్నారులకు విజయవంతంగా ఆస్పత్రి వైద్యులు శస్త్ర చికిత్సలు నిర్వహించారని కొనియాడారు. శస్త్ర చికిత్సలు అయిన పిల్లల తల్లిదండ్రులను, ఆస్పత్రి వైద్యులను పలకరించి, పిల్లల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇది చాలా అద్భుతమైన రోజని.. ప్రజా జీవితంలోచాలా కార్యక్రమాలు చేస్తుంటామని, కానీ ఈ రోజు ఇక్కడ ఆపరేషన్ జరిగి, గిఫ్ట్ ఆఫ్ లైఫ్ పొందిన పిల్లలను చూసి తన జన్మధన్యమైందని వ్యాఖ్యానించారు.

ఇంత పెద్ద ప్రభుత్వాలు చేయలేని పనిని ఈ సంస్థ చేస్తుందని, అప్పుడే పుట్టిన బిడ్డల గుండె జబ్బులకు శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. దేశంలో ఈ ఆస్పత్రి ఐదోదని, చుట్టుపక్కల రాష్ట్రాల ప్రాంతాలకు ఇది వరమని అన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది నిజంగా సంజీవని లాంటిదేనని ఉద్ఘాటించారు. ఇంతకంటే గొప్ప పని ఏముంటుందని అన్నారు. సంస్థ చైర్మన్ శ్రీనివాస్ పేదల ఆశీస్సులు పొందారన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులు ఇచ్చే కోట్ల రూపాయల ఆఫర్లను కాదని, ఇక్కడ సేవ చేస్తున్న వైద్యులు ఎంతో గొప్పవారని ప్రశంసించారు.

వైద్య విద్య చదివిన వైద్యులు, వారి చదువును పేదల సేవకు అందిస్తున్నారని చెప్పారు. ఇక్కడ వైద్యం పొందిన చిన్నారులు తాము డాక్టర్లమై ఇక్కడే ఉచిత వైద్య సేవలందిస్తామని చెబుతున్నారు. ఇక్కడి విద్యాలయం ఒక యూనివర్సిటీగా మారాలని సూచించారు. ఇక్కడి ఆస్పత్రిలో నయం కానిది ఏదైనా ఉంటే దేశంలో అది ఎక్కడా నయం కాదని చెప్పారు. ఆరు రోజుల్లో 18 మంది పిల్లలకు గుండె ఆపరేషన్లు చేసి వారికి పునర్ జన్మనిచ్చి వారిని ఆనందంగా ఇంటికి పంపుతున్నారని చెప్పారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024 ||

## శ్రీశైలం మల్లన్న దర్శన వేళల్లో మార్పులు

నంద్యాల,మహానాడు:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లన్న దర్శనాలలో పలు మార్పులు చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ మంగళవారం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల పుణ్యక్షేత్రంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రతి శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవు రోజుల్లో దేవస్థాన వైదిక కమిటీ నిర్ధారించిన మేరకు భక్తులందరికీ కేవలం స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

వైదిక కమిటీ సూచించిన విశేష రోజుల్లో రూ.500 రుసుంతో కల్పించబడుతున్న శ్రీ స్వామివారి సర్పదర్శనం, రూ.5 వేల రుసుంతో నిర్వహిస్తున్న గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, రూ.1500 రుసుంతో



నిర్వహిస్తున్నసామూహికార్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయటమైనదని తెలిపారు. ఆన్ లైన్ టికెట్లు అన్నింటిని కూడా నిలుపుదల చేయటమైనదని తెలిపారు. భక్తులందరూ ఈ మార్పును గమనించాలని ఆయన కోరారు.

## దళారీకి రొక్కం... రైతుకు దు:ఖం

- ధాన్యం కొనుగోళ్ళను గాలికి వదిలేసిన ప్రభుత్వం
- దళారీల దోపిడీతో ధాన్యం రైతుల విలవిల
- రైతులు తడిచిన ధాన్యంతో అల్లాడుతున్నారు
- ఈ-క్రాప్ చేసి ఉంటే కనీసం రూ.1350 కోట్ల మేర నష్ట పరిహారం వచ్చేది
- చంద్రబాబు పాలన కంటే వైయస్ జగన్ పాలనలోనే రెట్టింపు ధాన్యం సేకరణ జరిగింది
- నేడు రైతుల గురించి పట్టించుకునే పరిస్థితే లేదు
- విశాఖపట్నంలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ సిపి రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

విశాఖపట్నం,మహానాడు:
తుపాను కారణంగా చేతికి వచ్చిన ధాన్యం తడిచిపోయి, కొనుగోలు చేసే వారు లేక రైతాంగం అల్లాడుతుంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లు డైవర్షన్ పాలిటిక్స్ తో కాలం గడుపుతున్నారని మాజీమంత్రి, వైయస్ఆర్ సిపి రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండి పడ్డారు. విశాఖపట్నంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుపాను హెచ్చరికలు వచ్చిన తరువాత అయినా సరే సీఎం చంద్రబాబు రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళపై కనీసం ఒక్క సమీక్షా సమావేశం అయినా నిర్వహించారా అని నిలదీశారు. పీడీఎస్ బియ్యం అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ లు కాకినాడ పోర్ట్ చుట్టూ తిరగడమే సరిపోతోంది. రైతుల ఇబ్బందులను మరిచి డైవర్షన్ రాజకీయాలకే వీరు పరిమితం అయ్యారని విమర్శించారు. ఇంకా ఆయన ఎమన్నారంటే...

రాష్ట్రంలో రైతుల నుంచి ధాన్యంను కొనుగోలు చేసే విషయంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దళారీలు పెట్రేగిపోతున్నారు. రైతుల నుంచి కారుచౌకగా దళారీలు ధాన్యంను కొనుగోలు చేసి, మంచి రేటుకు ప్రభుత్వానికి అమ్ముకుంటున్నారు. కోట్లాధి రూపాయల ఈ స్కాంను కూటమి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు, లేబర్ కూడా దళారీల గుప్పిట్లోనే ఉన్నాయి. వారు చెప్పిన రేటుకే రైతు ధాన్యంను అమ్ముకోవాల్సిన దుస్తితి నెలకొంది.

ఒక్కో బస్తా ధాన్యంకు దాదాపు రూ.400 నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. సీజన్ ప్రారంభంలోనే రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళపై ముఖ్యమంత్రి సంబంధిత శాఖలైన వ్యవసాయ, సివిల్ సప్లయిస్ విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వహించి, వారికి సరైన దిశానిర్దేశం చేయాల్సి ఉన్నా, దానిని ఏ మాత్రం పట్టించుకోలేదు. రైతుల కష్టాల కన్నా... డైవర్షన్ పాలిటిక్స్ కే వారు ప్రాధాన్యత ఇస్తున్నారు.

రాష్ట్రంలో తుపాను కారణంగా దెబ్బతిన్న ధాన్యంను కొనుగోలు చేసేందుకు కనీసం ఆ వైపు దృష్టి సారించిన వారే లేరు. ఉభయ గోదావరిజిల్లాలు, కృష్ణాజిల్లాలో రోడ్ల పక్కన కిలోమీటర్ల మేర రోడ్లపైనే ధాన్యంను రైతులు ఆరబోసుకుంటున్నారు. గన్నీ బ్యాగులు దొరకక, లేబర్ అందుబాటులో లేక, రవాణా వాహనాలు సమకూరక ఎక్కడికక్కడ కళ్లాల్లోనే ధాన్యం పోగుపడిపోయింది.

ఈ తుపాను వల్ల ఆ ధాన్యం తడిచిపోయి, రంగుమారుతూ రైతులకు ఎనలేని నష్టాన్ని తీసుకువస్తోంది. ఇంత జరుగుతున్నా దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం, సివిల్ సప్లయిస్ మంత్రి ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. మా హయాంలో ఈ-క్రాప్ అమలు చేశామనే కోపంతో దానిని కూడా కూటమి ప్రభుత్వం పక్కకుపెట్టడం వల్ల కనీసం నష్టపోయిన రైతుకు బీమా



కూడా దక్కే పరిస్థితి లేకుండా పోయింది. మరోవైపు రైతులను ఆదుకునేందుకు ఇరవైవేల రూపాయలు ఇస్తానన్న చంద్రబాబు హామీ నీటిమూటగా మారింది.

ధాన్యం కొనుగోళ్ళు జరగడం లేదు, తేమ పేరుతో రైతులను దోచుకుంటున్నారు, తుపాను వల్ల రైతుల కష్టం నీటిపాలవుతోందని నిత్యం పత్రికల్లో కథనాలు వస్తున్నా కూడా ఈ ప్రభుత్వం స్పందించం లేదు. తెలుగుదేశంకు అను కూలమైన ప్రతికల్లోనే ఈ కథనాలు ప్రచురిస్తున్నా కూడా స్పందన లేదు. తేమ శాతంను శాస్త్రీయంగా లెక్కించకుండా, దళారీలకు విక్రయించుకుంటేనే మంచిదనే భావం రైతుల్లో కలిగిస్తున్నారు. రైతులకు అండగా నిలిచేందుకు అధికార యంత్రాంగాన్ని సిద్దం చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారు.

వైఎస్ జగన్ హయాంలో తేమశాతాన్ని శాస్త్రీయంగా లెక్కించడం, రైతులు ఆరబోసుకునేందుకు ఎఎంసిల్లో ఏర్పాట్లు చేయడం, తహసిల్దార్ స్థాయి అధికారులను నియమించి ధాన్యంను గిట్టుబాటు రేటుకే కొనుగోలు చేయించడం, ఆ సొమ్మును రైతు ఖాతాలకు జమం చేసేవారు. జీపీఎస్ ట్రాకర్లతో కూడిన వాహనాల్లో ధాన్యంను మిల్లులకు తరలించారు. కూటమి ప్రభుత్వంలో బస్తాకు రూ.1720 ధర కూడా దక్కని దారుణమైన పరిస్థితి ఏర్పడింది. సాక్షాత్తు సివిల్ సప్లయిస్ మంత్రిని కలిసి రైతులు కన్నీళ్ళతో తమ గోడును వెళ్ళబోసుకున్నా కూడా ఈ ప్రభుత్వంలో చలనం లేదు.

## బియ్యం వ్యాపారంతో నా వియ్యంకుడికి సంబంధం లేదు

- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి,మహానాడు:
బియ్యం వ్యాపారంతో తన వియ్యంకుడికి సంబంధం లేదని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ" " మా వియ్యంకుల కుటుంబం మూడు తరాలుగా బాయిల్డ్ రైస్ ఎగుమతి వ్యాపారం చేస్తున్నారు. ముడిబియ్యం వ్యాపారం చేయరు. స్టీమ్ రైస్ మాత్రమే ఎగుమతులు చేస్తారు. నాతో వియ్యం పొందాక మా వియ్యంకుడు బియ్యం వ్యాపారం చేయట్లేదు. రేషన్ బియ్యంతో నా వియ్యంకుడి వ్యాపారానికి సంబంధం లేదు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి సొంత ఫ్యాక్టరీలో మిల్లింగ్ చేసుకుని ఎగుమతి చేస్తారు" అని మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు.

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోనే తన వియ్యంకులు వ్యాపారం చేస్తున్నారని, ఏపీలో గింజ కూడా కొనుగోలు చేయలేదు. మాజీ మంత్రులు పేర్ని నాని,




అంబటి రాంబాబుకు అనుమానం ఉంటే చెక్ పోస్ట్ పెట్టుకుని, ప్రతి బ్యాగ్‌ను తనిఖీ చేసుకోవచ్చని అందుకు తానే అనుమతులు ఇప్పిస్తానని.. వాళ్లు చేసేది పారాబాయిల్డ్ రైస్ వ్యాపారం మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు.

## 6 ఊళ్ళను రూ.6 కోట్లకు అమ్మేశారు!

- కాకినాడ సంద్రంలో 'ఫార్మా'... 'డ్రామా'!
- జనసేన, వైసీపీ నేతలకు డబ్బు మూటలు
- ఆరుగురిలో ముగ్గురికి అందని సొమ్ములు
- బెడిసికొట్టిన కంపెనీల వ్యూహం
- ఉపాధి కోల్పోయి కన్నీటిపర్యంతమైన సంప్రదాయ మత్స్యకారులు
- న్యాయం కోసం నిరీక్షణ
- డిప్యూటీ సీఎంకు లేఖ రాసిన కోన పాపాపేట సంప్రదాయ మత్స్యకార కమిటీ

పిఠాపురం, మహానాడు:
కాకినాడ సముద్ర తీరంలో ఫార్మా కంపెనీల ఆగడాలకు వ్యతిరేకంగా మత్స్యకారులు 20 రోజుల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారని, ఆ కథనాలకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కాకినాడ జిల్లా అధికారులు మత్స్యకార నాయకులతో



చర్చించారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కోన పాపాపేట సంప్రదాయ మత్స్యకార కమిటీ లేఖ రాసింది. అదే సమయంలో అన్నవరంలో ఒక హెూటల్లో జనసేన, వైసీపీ పార్టీల మత్స్యకార నాయకులను ఫార్మా కంపెనీ రూ. 6 కోట్లు ఇచ్చి ఉద్యమాన్ని నీరుగార్చిందని అందులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తుల వత్తిడి వల్ల స్వయంగా వారే అంగీకరించారని, తమ గ్రామాన్ని ఆరుగురు కలిసి ఆరు కోట్లకు అమ్మేశారని యు. కొత్తపల్లి మండలం కోనపాపపేట మత్యకారులు కన్నీటిపర్యంతమయ్యారు.

### ముగ్గురికి అందని సొమ్ములు!

జనసేన, వైసీపీ నేతలు మొత్తం ఆరుగురిలో ముగ్గురికి డబ్బులు అందక అసలు విషయం బయటికి పొక్కిందని మత్స్యకారులు ఆ లేఖలో వివరించారు. తీర ప్రాంతంలో ఫార్మ కంపెనీలు అరబిందో, దివిస్ లకు వ్యతిరేకంగా మత్స్యకారులు ఉద్యమం చేశారని తెలుపుతూ జనసేన కో ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ ను మత్స్యకార కమిటీ నాయకులు కలిసి ఆయన ద్వారా ఒక వినతి పత్రాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందజేశారు.

ఈ మేరకు వారు మీడియా ప్రతినిధులకు తెలిపారు. అధిక సంఖ్యలో మత్స్యకార కమిటీ నాయకులు రావడంతో మెయిన్ హాల్లో కలిసేందుకు మర్రెడ్డి శ్రీనివాస్ తన చాంబర్ నుండి బయటికి వచ్చారు.

### పిఠాపురం టౌన్ జనసేన నాయకుడు హుకుం జారీ

న్యాయం కోసం మత్స్యకారులు.. జనసేన నాయకులపై ఫిర్యాదు ఇస్తున్నారని తెలుసుకున్న పిఠాపురం టౌన్ జనసేన నాయకుడు.. ఈ విషయం బయటకు పొక్కకూడదని ఉద్దేశంతో మీడియా ప్రతినిధులను అక్కడి నుండి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశాడు. మర్రెడ్డి శ్రీనివాస్ తో మాట్లాడిన తర్వాత బయటకు వచ్చిన కోన పాపాపేట మత్స్యకార కమిటీ ఈ సంగతిని బయటపెట్టింది. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఆరు కోట్లకు అమ్మేసిన వారు ముఖ్యంగా జనసేన పార్టీకి చెందిన ఇద్దరు నాయకులని తెలిపారు.

వైసీపీ నాయకులకు ఇందులో భాగం ఉన్నప్పటికీ వారికి డబ్బులు అందకపోవడంతో ఈ విషయాన్ని బయటపెట్టారని వారు చెప్పారు.

కోన పాపాపేట గ్రామంలో సుమారు మూడు వేల మంది సంప్రదాయ వేట సాగించే మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నా యని, ఫార్మా వ్యర్థాలు కారణంగా మత్స్య సంపద నశించి తామంతా వీధిన పడే పరిస్థితి దాపురిం చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరు కోట్ల లంచానికి ఉద్యమాన్ని అమ్మేసిన వారి పైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల నుంచి సముద్ర జలాలను, తద్వారా మత్స్య సంపదను రక్షించాలని వారు కోరారు.

కంపె నీల స్వార్థాల కోసం మత్స్యకారుల్లో విభేదాలు పెడుతున్న ఫార్మా కంపెనీల ప్రతినిధుల పైనా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తమ ఉపాధిని కాపాడాలని వారు ఆ లేఖలో పవన్ కల్యాణ్ ను కోరారు.

## తెలంగాణ రెయిజింగ్ కాదు.. తెలంగాణ రివర్సింగ్

- రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలి
- రేవంత్ బండి వెనక్కి దూసుకెళ్తోంది
- రాష్ట్రం రక్తపాతంలో మునిగితేలుతోంది
- బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:
ఏడాది పాలనతోనే తెలంగాణ రెయిజింగ్ అంటూ కాంగ్రెస్ సర్కారు చేసుకుంటున్న ప్రచారంపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి ఫైరయ్యారు. మంగళవారం బీఆర్ఎస్ నేతలతో కలిసి తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ పాలనలో.. అభివృద్ధిలో కంటే ఇతర అంశాల్లో తెలంగాణ దూసుకెళ్తోందని విమర్శించారు. నిర్బంధాల లలో, కూల్చివేతలలో, హత్యలు, అత్యాచారాలలో, రైతుల కష్టాలలో, రైతుల ఆత్మహత్యల్లో, గురుకులాల విద్యార్థుల మరణాలలో, ధర్నాలు, లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులలో, రైతు కష్టాల్లో, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల్లో, పోలీసు కానిస్టేబుళ్ల ఆందోళనల్లో, జర్నలిస్టుల మీద దాడుల్లో, ఎన్ కౌంటర్లలో రెయిజింగ్ అవుతోందని ఆరోపించారు.

మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి బూతుల్లో, ముఖ్యమంత్రి అబద్దాల్లో చాలా రెయిజింగ్ ఉందన్నారు. కాంగ్రెస్ సర్కారు స్కాముల్లో, అవినీతిలో, ఢిల్లీ ట్రిపుల్లో, ఢిల్లీకి పంపే మూటల్లో పెరుగుదల ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రెయిజింగ్ అవకపోగా.. అప్పటికే అభివృద్ధిలో దూసుకెళ్తున్న రాష్ట్రం.. తిరోగమన మార్గం పట్టిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు రక్తం చిందిస్తోంటే.. కాంగ్రెస్ సర్కారు జల్సాలు చేస్తోందని ఆయన ఆరోపించారు.

తెలంగాణ రెయిజింగ్ అంటే.. అన్ని రంగాల్లో వృద్ధి కనిపించాలని.. కానీ ఇప్పుడు ఏ రంగంలోనూ వృద్ధి కనిపించడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గిపోయిందని, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన 9 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయని చెప్పారు. ఉద్యోగాల కల్పనలో 2015 కంటే దిగువకు రాష్ట్రం పడిపోయిందని వివరించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కూడా పూర్తిగా పడిపోయిందని... ఇండ్లు కొనాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఉన్న ఇళ్లు కూడా ఉంటాయో కూలిపోతాయో అన్న భయం ప్రజల్లో కనిపిస్తోందని అన్నారు.

గత ఏడాది ఈ సమయానికి రూ.5వేల కోట్ల లోటు బడ్జెట్ ఉంటే.. ఇప్పుడు అది రూ.35వేల కోట్లకు పెరిగిందని




మండిపడ్డారు. పెద్ద ఎత్తున అప్పులు తెస్తున్నా.. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని.. మరి డబ్బులన్నీ ఎక్కడ పోతున్నాయని ప్రశ్నించారు.

టీఎస్ ఐపాస్ లో ఉన్న లెక్కల ప్రకారం 2014లో రాష్ట్రానికి 174 పరిశ్రమలు వచ్చాయని.. 2015లో 1500కు పెరిగాయని, 2023లో 2600కు దూసుకెళ్లాయని చెప్పారు. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం 1200 పరిశ్రమలే వచ్చాయని వివరించారు. మొత్తం గత పదేళ్లలో 25వేల పరిశ్రమలు వస్తే... పదేళ్ల సగటులో సగం పరిశ్రమలు కూడా ఈ ఏడాదిలో రాలేదని విమర్శించారు. పెట్టుబడుల్లోనూ రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్లిందన్నారు. 2015లో 28వేలకోట్ల పెట్టుబడులు వస్తే.. ఈ ఏడాది రూ.8468 కోట్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2015 కంటే కూడా ఇప్పుడు పెట్టుబడులు తక్కువ వచ్చాయని సతీష్ రెడ్డి ఆరోపించారు.

పదేండ్ల సరాసరిలో 30 శాతం మాత్రమే పెట్టుబడులు వచ్చాయని.. పది నెలల దౌర్భగ్య పాలనలో తెలంగాణ పదేండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగాల కల్పనలోనూ అదే దుస్థితి ఉందన్నారు. పదేళ్లలో 18 లక్షల 60 వేల ఉద్యోగాలు వస్తే.. ఈ ఏడాది కేవలం 34 వేల ఉద్యోగాలే వచ్చాయన్నారు.

2015లో 94వేల ఉద్యోగాల జరిగిందని.. ఇప్పుడు అందులో 35 శాతం మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని.. ఇది రెయిజింగా, రివర్సింగా అని సర్కారును ప్రశ్నించారు. ఏం సాధించారని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తూ.. సంబురాలు చేస్తున్నారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ముందుకు దూసుకెళ్లడం లేదని.. రివర్స్ గేర్ వేసిందని ఎద్దేవా చేశారు. అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రభాగాన నిలిచిన తెలంగాణను కేవలం ఏడాది కాలంలో అట్టడుగు స్థానానికి పడేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి అధికారమనే బండి ఎక్కి ముందుకు దూసుకెళ్తున్నానన్న భ్రమలో వేగంగా పోతున్నారని.. కానీ బండి రివర్స్ గేర్ లో ఉందనే విషయాన్ని మరిచిపోయారన్నారు.

రివర్స్‌లో వేగంగా వెళ్తూ.. అన్నింటిని ఢీకొడుతూ, విధ్వంసం చేస్తూ.. వెళ్తున్నారని.. ఢీకొడుతున్నప్పుడు వస్తున్న శబ్దాన్ని.. తాను నడుపుతున్న వేగంతో వస్తోందని గొప్పగా చెప్పుకుంటున్నారని.. ఒకసారి బండి ఆపి.. కిందకు దిగి చూస్తే జరిగిన విధ్వంసం ఏంటో రేవంత్ రెడ్డికి తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బండి రివర్స్ లో ఉన్న విషయాన్ని గుర్తిస్తే.. తెలంగాణ బాగుపడుతుందని లేకపోతే మళ్లీ దశాబ్దాల క్రితం ఉన్న దుర్భర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతుందని అన్నారు.



## సంజయ్‌పై సస్పెన్షన్ వేటు

### - హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు

అమరావతి,మహానాడు:
జగన్ జమానాలో సీఐడీ చీఫ్‌గా ఉంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సహా ఆ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, జగన్ కళ్లలో ఆనందం చూసిన నాటి సీఐడీ చీఫ్ సంజయ్‌పై కూటమి సర్కారు ఎట్టకేలకూ సస్పెన్షన్ వేటు వేసింది.

సంజయ్ ఇంతకుముదు ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా పనిచేశారు. ఆ సమయంలో కోటి మేర దుర్వినియోగం జరిగిందన్న విషయాన్ని విజిలెన్స్ శాఖ నిర్ధారించింది. పనులు పెద్దగా జరగకుండానే భారీ మొత్తంలో చెల్లింపులు చేసినట్టు, సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కలిసి సంజయ్ దుర్వినియోగానికి పాల్పడినట్టు నిర్ధారణ అయింది.

దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. సంజయ్ హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేసింది. దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల పేరిట ఆయన దుర్వినియోగానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి.

## ప్రజలు సంతోషంగా లేనప్పుడు సంబరాలు ఎందుకు?

- ఏడాది కాలం లో 620 మంది రైతుల ఆత్మహత్యలు
- గురుకులాల్లో 50 మంది పిల్లలు చనిపోయినా పట్టించుకోవడం లేదు
- విద్యార్థులకు ఈ చలి కాలం లో కనీసం రగ్గులు కూడా ఇవ్వడం లేదు
- సీఎం పర్యటన పెద్ద పల్లి కి చీకటి అడుగు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి ,పుట్టా మధు ,గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘు వీర్ సింగ్

హైదరాబాద్,మహానాడు:తెలంగాణలో మళ్ళీ సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి. రైతుల ఆత్మహత్యలు మళ్ళీ పెరుగుతున్నాయి. .ప్రభుత్వం విధానాల ఫలితంగా గత ఏడాది కాలంలో 620 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేసీఆర్ హయంలో రైతు ఏ కారణం తో చనిపోయినా ఐదు లక్షల బీమా మొత్తం వచ్చేది. రైతు రుణమాఫీ సరిగా జరగలేదు..రైతు భరోసా లేదు ..ఇరిగేషన్ సదుపాయాలు రాష్ట్రం లో కుంటుపడ్డాయి.

రైతుకు హామీలు ఎన్నో ఇచ్చారు. ఒక్కటీ అమలు చేయలేదు. ఆత్మహత్యలు పెరుగుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదు ఎందు కోసం సంబరాలు చేస్తున్నారు ? రైతు భరోసా ఇవ్వబోమని ప్రభుత్వం మంత్రులు రైతులను మానసికంగా సిద్ధం చేస్తున్నారు. బోనస్ యే బాగుంది రైతు భరోసా కన్నా అని మంత్రే ప్రకటన యిచ్చారు.

సన్న వడ్లు ఐదు లక్షల క్వింటాల్ లకు మాత్రమే 25 కోట్ల రూపాయలు బోనస్ మాత్రమే ఇచ్చారు. రైతు భరోసా కు 15 వేల కోట్లు కావాలి ..వాటిని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కొంతమందికి బోనస్ ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు. పెద్దపల్లి లో లక్షా 55 వేల మంది రైతులు ఉన్నారు. ఇందులో 95 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు. రేపు పెద్దపల్లికి సీఎం రేవంత్ వస్తున్నారు ..మిగతా రైతులకు రుణమాఫీ ఎందుకు ఎగ్గొట్టారో సీఎం సమాధానం చెప్పాలి. రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇది. రైతు పండగ చేసు కోవడం చూసి రైతులు నవ్వుకుంటున్నారు. ఏ వర్గం కూడా రేవంత్ పాలనతో సంతృప్తిగా లేదు. ప్రతి ఒక్కరినీ ఈ ఏడాది లో మోసం చేస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని సంబరాల పేరుతో వృధా చేస్తున్నారు. గురుకులాల్లో



అద్వాన్నపు పరిస్థితులపై ప్రజలు చర్చించు కుంటున్నారు.

కేసీఆర్ హాయం లో ఒక్కో గురుకుల విద్యార్థి పై లక్షా 20 వేల రూపాయలు ఖర్చు చేశారు. గురుకులాలను రేవంత్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గురుకులాల్లో 50 మంది పిల్లలు చనిపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. విద్యార్థులు రోడ్ల పైకి వస్తున్నారు. ఓవరీసిస్ స్కాలర్ షిప్ లపై పట్టింపు లేదు. మానవత్వం మరచిపోయి మంత్రులు మాట్లాడుతున్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కేసీఆర్ పాలనలో గురుకులాల్లో ఇలాంటి అద్వాన్నపు పరిస్థితులు ఎందుకు లేవు ?విద్యార్థులు రోడ్ల పైకి ఎందుకు రాలేదు ? ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనవసరంగా నిందలు వేస్తున్నారు. పేద పిల్లల భవిష్యత్ ను రేవంత్ ప్రభుత్వం సర్వ నాశనం చేస్తోంది. ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ గురుకులాల పై ఒక్క సమీక్ష కూడా చేయలేదు. గురుకులాల పరిస్థితిని తెలుసు కునేందుకు మా విద్యార్థి విభాగం నేతలు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారు ? విద్యార్థులకు ఈ చలి కాలంలో కనీసం రగ్గులు కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వ నిర్బంధ కాండను తీవ్రంగా ఖండి స్తున్నాం. ఇది మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదు.

### ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.ఈ ప్రభుత్వంలో సమ న్యాయం లేదు: మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ...

కాంగ్రెస్ పార్టీ రకరకాల హామీలు ఇచ్చి వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేసింది.దఏది మాట్లాడినా కాంగ్రెస్ నేతలు చిలువలు పలువలు చేసి మాట్లాడు తున్నారు. రాజకీయ అవసరాల కోసం కాంగ్రెస్ నేతలు ప్రజలను ఇంకా భ్రమల్లో ఉంచుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రేపు పెద్ద పల్లి వస్తున్నారు. ఈ ప్రభుత్వం లో సమ న్యాయం ,సమ ధర్మం లేదు. కాంగ్రెస్ కార్యకర్తలకే న్యాయం జరుగుతోంది. పోలీసులు కాంగ్రెస్ నేతలు చెబితేనే firలు పెడుతున్న దుస్థితి ఉంది.పెద్ద పల్లి జిల్లాకు ఇచ్చిన హామీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కార్యాచరణ ప్రకటించాలి.

### ప్రజలు సంతోషంగా లేనపుడు సంబరాలు ఎందుకు ?: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

రాష్ట్రం లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చి నేటితో ఏడాది పూర్తవుతుంది. రేపు యువ వికాసం కార్యక్రమం లో పాల్గొనేందుకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి వస్తున్నారు. అసలు యువవికాసం కింద ఏ హామీలు ఇచ్చారో కాంగ్రెస్ పెద్దలకు గుర్తుందా ? యువకులకు ఏం చేయకుండానే యువ వికాసం సంబరాలా ? సీఎం పర్యటన నేపథ్యంలో స్థానిక పోలీసులు నిర్బంధం అమలు చేస్తున్నారు.

సింగరేణి ని అస్తవ్యస్తం చేశారు. మంథని లో మేము కూడా స్థానిక ఎమ్మెల్యే పై చార్జీ షీట్ వేస్తాం. సీఎం పర్యటనను రైతులు యువకులు అడ్డుకోవాలి. ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు సీఎంను నిలదీయాలి. సీఎం పర్యటన పెద్ద పల్లి కి చీకటి అడుగు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024



## మనోధైర్యంతో ముందడుగు వేయండి

- టీడీపీ సెంట్రల్ ఆఫీసులో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**మంగళగిరి, మహానాడు:** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు సునీల్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, నేతలు మద్దిరాల ఇమ్మానుయేల్, కనపర్తి శ్రీనివాస్ తదితరులు అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ ను కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారికి చేయూతనిచ్చి సమాజంలో మంచి గౌరవం దక్కేలా చూడాలన్నారు.



విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మనోధైర్యంతో ముందడుగు వేసి విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో తమ సత్తాచాటాలన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందడుగు వేయాలని సూచించారు.

## మోదీ నాయకత్వంలో దివ్యాంగులకు న్యాయం

- దివ్యాంగుల దినోత్సవంలో బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు



**హైదరాబాద్:మహానాడు:** ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన ప్రకారం డిసెంబర్ 3వ తేదీని ప్రపంచ దివ్యాంగుల దినంగా జరుపుకుంటున్నాం. నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 సంవత్సరం నుండి దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని గొప్పగా చేస్తున్నాం. దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందున్నారు. సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడుతున్నారు.

ఇటీవల పారా ఒలంపిక్స్ లో పాల్గొని సత్తా చాటారు. విద్యారంగం, వ్యాపార రంగాల్లో కూడా రాణిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక స్కీంలు ప్రకటించింది. ఆ పథకాల ద్వారా భారతదేశంలోని దివ్యాంగులకు లాభం జరుగుతోంది. దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే మనందరితో కలిసి ముందుకువస్తారు.మోదీ నాయకత్వంలో దేశంలోని దివ్యాంగులకు న్యాయం జరుగుతోంది.

## మోసగాడి ప్రభుత్వం దివ్యాంగులను కూడా మోసం చేసింది

- దివ్యాంగులకు రూ.6,016 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు
- ప్రభుత్వానికి దివ్యాంగులను ఆదుకోవాలనే సోయి లేదు
- దివ్యాంగుల దినోత్సవంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**హైదరాబాద్:మహానాడు:** దివ్యాంగులు ఎదురుకుంటున్న సమస్యలను నరేంద్రమోదీ నాయకత్వంలో విద్యారంగం, ఉద్యోగాలలో, రిజర్వేషన్లలో న్యాయం చేసేలా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం గద్దెనెక్కిన మోసగాడి ప్రభుత్వం దివ్యాంగులను కూడా మోసం చేసింది.

సంవత్సరం గడిచినా దివ్యాంగులకు రూ.6,016 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు. ప్రత్యేక కోటా కింద ఇండ్లు, లోన్లు ఇవ్వలేదు. సంవత్సర కాలంలో రూ.3లక్షల కోట్ల బడ్జెట్, రూ.80వేల కోట్ల అప్పు తెచ్చినా కళ్లు లేని ప్రభుత్వానికి దివ్యాంగులను ఆదుకోవాలనే సోయి లేదు.

ఏడాది పాలన విజయోత్సవాలపేరిట తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ ఉత్సవాలలో దివ్యాంగులకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ తరపున, దివ్యాంగుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ని డిమాండ్ చేస్తున్నాం.

## హరీష్ రావుపై కేసు అప్రజాస్వామికం

- జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ,మహానాడు:** మాజీ మంత్రి, బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావుపై పోలీసులు అక్రమ కేసు పెట్టడం అప్రజాస్వామికం అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏడాది కాలం పూర్తి అయినా క్రమంలో తెలంగాణ ప్రజలకు ఏం చేయలేకపోయాడని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న హరీశ్‌రావుపై కావాలనే కేసు నమోదు చేశారన్నారు. ఇలాంటి కక్షపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు.

కాంగ్రెస్ పరిపాలనలో అకృత్యాలు నిత్య కృత్యమయ్యాయని, రేవంత్ సర్కారు కేసులకు, బెదిరింపులకు బీఆర్ ఎస్ నాయకులెవరూ భయపడరన్నారు. పది, పదిహేనేళ్లు ప్రజా క్షేత్రంలో ఉంటూ పోరాడిన చరిత్ర బీఆర్ ఎస్ దని, ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటామని, కాంగ్రెస్ పాలన వైఫల్యాలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.

హరీష్ రావు కాలిగోటికి సరిపోని వ్యక్తి.. సిద్ధిపేటకు చెందిన చోటామోటా కాంగ్రెస్ నాయకుడితో ప్రభుత్వం అక్రమ కేసు పెట్టించిందని, కేసులు, పోరాటాలు బీఆర్ ఎస్ నాయకులకు కొత్తకాదని, ఇలాంటి కక్షపూరిత చర్యలు మానుకోవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

## ఎన్నికలు వాయిదా!

**అమరావతి, మహానాడు:** సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ నెల అయిదో తేదీ నుండి రాష్ట్రంలో ఈ ఎన్నికలు జరగాల్సి ఉంది. తుపాను, వరదల ప్రభావంతో వాయిదా వేసినట్టు, తదుపరి తేదీలను త్వరలో ప్రకటిస్తామని ప్రభుత్వం తెలిపింది.

## టీచర్ షేక్ అప్సర్ బాషాకు ఆయుష్షు ఉన్నంత వరకు కారాగారం!

**ఒంగోలు, మహానాడు:** బాలికపై అత్యాచారం కేసులో ఒంగోలు పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడు ఉపాధ్యాయుడు షేక్ అప్సర్ బాషాకు మరణించే వరకూ జైలు శిక్ష విధించింది. రూ.25 వేల జరిమానాతో పాటు బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. 2017 ఆగస్టు 6న ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది.



# కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

- మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్కరోజు కాదు
- నువ్వు, నీ కుటుంబం గుడిసె వేసుకొని జీవించి చూపించు
- మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజల జీవితాలు బాగుపడటం బి ఆర్ ఎస్ కి ఇష్టం లేదు
- 10 సంవత్సరాలు పాలించిన బి ఆర్ ఎస్ నగర అభివృద్ధికి పది పైసలు ఖర్చు చేయలేదు
- ప్రపంచంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ ను మార్చాలన్న సంకల్పంతో ప్రణాళికలు
- నెక్లెస్ రోడ్డులో జరిగిన తెలంగాణ రైజింగ్ ఉత్సవాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,మహానాడు:** మూసీ పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకొని నువ్వు నీ కుటుంబం చిరస్థాయిగా జీవించి చూపించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి విలాసమైన ప్యాలెస్ లో ఉండటం సరికాదని అన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మార్గ్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో "హైదరాబాద్ రైజింగ్" ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరం గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునర్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచం ఆకర్షించే విధంగా పర్యాటకంగా, అందంగా, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుండగా, మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజల జీవితాలు బాగుపడటం ఇష్టంలేని ప్రతిపక్షాలు మూసి పునర్జీవం కి అడ్డుపడుతున్నాయని అన్నారు.

ప్రపంచంలో ఏ నగరానికి వెళ్లిన నగరం మధ్యలో నుండి ప్రవహిస్తున్న నదులను పర్యాటకంగా ఆహ్లాదకరంగా ఆనందంగా ఆరోగ్యంగా అభివృద్ధి చేసుకొని జీవ నదిగా అక్కడి ప్రభుత్వాలు మార్చుకుంటున్నాయి. అదే విధంగా హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునర్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది.

గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునర్జీవం తీసుకువచ్చి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచితే ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ పార్టీ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు.

మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు మురికి కూపంలోనే ఉండాలి, వారి ఆరోగ్యాలు బాగు కావొద్దు, వారికి ఇండ్లు రావద్దు, మంచి జీవితం రాకుండా కుట్రపూరితంగా టిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్నది. మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు మంచి జీవితం అందించాలని, అక్కడ నివాసం ఉంటున్న ఇండ్లకు పట్టాలు ఉన్న లేకున్నా గుడిసెలు వేసుకున్న వారిని కూడా గుర్తించి వారికి అందమైన టవర్లు నిర్మించి ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నదని చెప్పారు.

మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించి వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు









చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరానికి మూసి నది అంది వచ్చిన వరం లాంటిదని దానిని బాగు చేసుకుందామని మూసి పునర్జీవం కోసం ప్రజా ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు.

హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 స్లమ్స్ లలో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు.

ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో ప్రజా ప్రభుత్వం కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్ది భవిష్యత్తు తరాలకు అందించడానికి అనేక ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు పోతున్నదన్నారు. కాలుష్యానికి కారణమైన పరిశ్రమలను అవసరమైతే ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి పంపిస్తామని చెప్పారు. కాలుష్య, డ్రగ్స్ రహితంగా, అత్యంత భద్రత కలిగిన నగరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదని చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడింది ప్రజా ప్రభుత్వమని ఇది దొరల ప్రభుత్వం గడీల ప్రభుత్వం కాదన్నారు. ప్రజాస్వామ్య యుతంగా స్వేచ్ఛాయితంగా నిర్ణయాలు తీసుకొని నగరాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సమిష్టిగా రూపకల్పన చేసుకుందామన్నారు.

### పదేళ్లలో పది పైసలు ఖర్చు చేయని గత బీఆర్ఎస్ పాలకులు

హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు.

10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకొని పదేండ్లు కాలం వెళ్ళదీశారని అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించి పది పైసలు కూడా హైదరాబాదు నగరం కోసం ఖర్చు చేయని గత బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. హైదరాబాదులో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయంతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో ఉద్యోగ ఉపాధి కల్పన కొరకు బీహెచ్ఈఎల్ ఈసీఐఎల్ డిఆర్డిఓ ఐడిపిఎల్, బీడీఎల్, డిఆర్డిఏ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఆనాటి కాంగ్రెస్ పాలకులే తీసుకువచ్చారని వివరించారు.

పరిశ్రమలు తీసుకురావడంతో పాటు అందులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్న వారికి, హైదరాబాద్ వలస వచ్చి బతుకుతున్న పేదలకు హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎల్ఐజి, హెచ్ఐజి, ఎంఐజి ఇండ్లను అందించింది కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడించారు. హైదరాబాదులో ఐటి రంగాన్ని అభివృద్ధి చేయడానికి దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తీసుకు వచ్చిన కంప్యూటర్ విప్లవమేనని పేర్కొన్నారు.

హైటెక్ సిటీ వేదికగా ఐటి రంగాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన వనరులు అందులో పనిచేయడానికి కావలసిన మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి అందులో చదివిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చి ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు.

## కౌలు రైతుల సంక్షేమంపై దృష్టి సారించాలి

- జాతీయ చట్టాన్ని కేంద్రం రూపొందించాలి
- ప్రభుత్వ పథకాలు, క్రెడిట్ వ్యవస్థలోకి వారిని తీసుకురావాలి
- పిఎం -కిసాన్ సమ్మాన్ నిధి పథకం వారికి అందటం లేదు
- కౌలు రైతుల హక్కుల కోసం లోక్‌సభలో ప్రశంగించిన టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

**న్యూఢిల్లీ,మహానాడు:** స్వాతంత్ర్య సమరయోధుడు, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా పనిచేసి, రైతుల సంక్షేమానికి ఉద్యమించి, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పుల తెచ్చేందుకు కృషిచేసిన రైతు బాంధవుడు ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి సందర్భంగా వారి ఆశయాలను, స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్ళాలని పార్లమెంటులో టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగించారు. ఇందులో భాగంగానే కౌలు రైతుల సంక్షేమంపై కేంద్రం దృష్టి సారించి వారికి మేలు కలిగే నిర్ణయాలకు జీవం పోయాలని కోరారు. పీఎం -కిసాన్ సమ్మాన్ నిధి పథకం నుండి దాదాపు తొమ్మిది కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతుండగా, అసలు సాగు చేసే కౌలు రైతుకు అర్హత, గుర్తింపు లేకపోవడం బాధాకరం అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కౌలు రైతుల సాధికారత కోసం సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో కూడిన చట్టాన్ని ప్రవేశపెట్టి క్రియాశీలక చర్యలను తీసుకున్నట్టు చెప్పారు. కౌలు రైతుల హక్కుల కోసం జాతీయ చట్టాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ.. తాను ప్రైవేట్ మెంబర్ బిల్లును



ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించారు. మామూలు రైతుల మాదిరిగానే కౌలు రైతులను డిజిటల్ లో చేర్చి ప్రభుత్వ పథకాలు, క్రెడిట్ వ్యవస్థలోకి అర్హత కల్పించాలన్నారు. ఈ సమస్యలను పరిగణలోకి తీసుకుని, వారికి మేలు కలిగేలా నిర్ణయాలను తీసుకోవాలని.. ఇదే ఎన్జీ రంగాకు ఇచ్చే అసలైన నివాళి అని ప్రధానమంత్రి మోడీని సభాముఖంగా అభ్యర్థించారు.







## భూ ఆక్రమణలు... తప్పుడు రిజిస్ట్రేషన్లు!

- భూ కబ్జాదారులు, రెవెన్యూ అధికారులపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు
- పలువురికి ఆర్థిక సాయం అందించిన యార్లగడ్డ

**మంగళగిరి, మహానాడు:** ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబులు అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పలువురికి ఎమ్మెల్యే యార్లగడ్డ ఆర్థిక సాయం అందించారు.

- బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఒంటెల పేరయ్య విజ్ఞప్తి చేస్తూ.. తన భూమిని ఆక్రమించి తనను సాగుచేసుకోకుండా తనపై దాడులకు దిగుతున్నారని.. దయచేసి తన భూమిని ఆక్రమణ నుండి విడిపించి తనకు న్యాయం చేయాలని నేతలకు విజ్ఞప్తి చేశారు.
- రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటోడ్రైవర్లు, సూపర్ వైజర్ల సమస్యలను పరిష్కరించి తమను ఏజెన్సీ వ్యవస్థ నుండి తప్పించి మునిసిపాలిటీ పరిధిలోకి తెచ్చి తమకు వేతనాలు చెల్లించాలని పలువురు క్లాప్ ఆటో డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు.



- నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం, సిద్ధాపురం గ్రామంలోని తమ భూమికి రిటైర్డ్ ఎమ్మార్వో ద్వారా దొంగ సంతకాలతో పాస్ పుస్తకాలు పుట్టించుకుని రాంబాబు అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని.. వారు సృష్టించిన దొంగ పాస్ పుస్తకాలను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని అదే గ్రామానికి చెందిన ఇరగదిండ్ల దేవమ్మ నేతలను వేడుకున్నారు.
- కృష్ణా జిల్లా పెనమలూరు మండలం, చోడవరం రెవెన్యూ పరిధిలో తన పుట్టింటి వారు తనకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన భూమిని అధికారులు నిషేధిత జాబితాలో చేర్చారని తన భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని ఆవుల వేణుకుమారి అనే మహిళ గ్రీవెన్స్ లో నేతలకు విజ్ఞప్తి చేశారు.
- రెవిన్యూ రికార్డులను పరిగణలోకి తీసుకోకుండా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చి తన భూమిని మరొకరికి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని.. అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన మూల్పూరు వెంకట లక్ష్మీ ప్రసాద్ నేతలకు విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం, కనుమల చెరువు గ్రామానికి చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ దాయాదులు తమ భూమికి తప్పుడు కాగితాలు సృష్టించుకొని.. తన భూమిలో తనను ఇళ్లు నిర్మించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తనకు ఇబ్బంది లేకుండా చూడాలని గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 04, డిసెంబర్ 2024 ‖







తిరుమలలోని సామాన్యభక్తుల దర్శన క్యూలైన్లను మంగళవారం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. ముందుగా ఏటీజీహెచ్ వద్ద ఉన్న స్లాటెడ్ సర్వ దర్శనం ప్రవేశ మార్గం వద్ద పరిస్థితులను, అనంతం నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లను, దివ్యదర్శనం కాంప్లెక్స్ ల వద్ద అమలవుతున్న విధానాల గురించి సంబంధిత అధికారుల నుండి వివరాలు తీసుకున్నారు. అలాగే రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ వద్ద భక్తులతో మాట్లాడారు. దర్శన విధానానికి సంబంధించి పలు సూచనలు భక్తుల నుండి స్వీకరించారు. త్వరలో దర్శన విధానాలపై సమగ్రంగా సమీక్షించి, సదుపాయాలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని భక్తులకు హామీ ఇచ్చారు.



## డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కి నివాళి అర్పించిన ఎంపీ కలిశెట్టి

ఢిల్లీ,మహానాడు:

భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి సందర్భంగా, ఢిల్లీలోని ఆయన విగ్రహానికి విజయనగరం ఎంపీ, ఐటి అండ్ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఘన నివాళులు అర్పించారు. ఎంపీతోపాటు తెలుగు దేశం పార్టీ(టీడీపీ) జాతీయ ఉపాధ్యక్షుడు మాధవ్ నాయుడు కూడా నివాళులర్పించారు.



ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, గెస్ట్ లెక్చరర్లు మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ని కలిసి తమ సమస్యలు చెప్పుకొన్నారు. 15 ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న తమను కాంట్రాక్టు లెక్చరర్లుగా మార్పు చేసి 2022 పీఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. శాంక్షన్డ్ పోస్టుల్లోనే తాము ఏళ్ళ తరబడి పని చేస్తున్నామని, అతి తక్కువ జీతాలతో ఇస్తూ తమ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పట్ల పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. పూర్తి పరిశీలన నిమిత్తం సంఘం నాయకులను ప్రత్యేకంగా పిలిచి మాట్లాడారు.

## 30 ఏళ్ళ నుండి 105 ఏళ్ళ వయస్సు వారికి ఆటల పోటీలు!

- పోస్టర్‌ను ఆవిష్కరించిన క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలు విరివిగా జరగాలని, క్రీడల వెట్కపు అన్ని వయస్సుల వారు చూడాలని రాష్ట్ర రవాణా యువజన



క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఏపీ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు నిర్వహిస్తున్న 23 క్రీడలకు సంబంధించిన క్రీడ పోటీల పోస్టర్ ను మంత్రి సచివాలయంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ పోటీలలో 30 ఏళ్ళ నుండి 105 ఏళ్ళ వరకు వయస్సు ఉన్న వారు అందరు పాల్గొనే విధంగా ప్రతి 5 ఏళ్ళ కేటగిరి వారిని ఒక గ్రూపు చొప్పున అందరూ పాల్గొనే విధంగా నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీపతి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సేకం రాంప్రసాద్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## సైన్యం అమ్ముల పొదిలో ‘అస్మి’!

**న్యూఢిల్లీ:** సైన్యం అమ్ముల పొదిలో ‘అస్మి’ చేరింది. మొట్టమొదటి 100% మేడ్ ఇన్ ఇండియా వెపన్ ఇది. ఇంకా చెప్పాలంటే మేడ్ ఇన్ హైదరాబాద్. అస్మి తయారు చేసిన కంపెనీ ఇప్పటికే 550 తుపాకులకు ఆర్డర్ సొంతం చేసుకుంది. ఇతర కంపెనీల ధరతో పోలిస్తే ఈ తుపాకుల ధర 30% తక్కువగా ఉంది.



ప్రత్యేక దళాలకు ఇదొక అద్భుతమైన ఆయుధంగా భావిస్తున్నారు.

### వైసీపీ ట్రెండ్... లాక్కోవడం

## కూటమి ట్రెండ్.. మౌనం..

- ఏపీసీసీ చీఫ్ షర్మిలా విమర్శ

**విజయవాడ, మహానాడు:** వైసీపీ హయాంలో ఆస్తులు లాక్కోవడం ట్రెండ్‌గా మారితే.. వాటిని చూసి మౌనం వహించడం కూటమి సర్కార్ ట్రెండ్‌గా పెట్టుకుంది... అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటినా గత ప్రభుత్వం ధారాదత్తం చేసిన ఏ ఒక్క ఆస్తిపై, కనీసం ఒక్క చర్య కూడా లేదు. విచారణకు సైతం దిక్కులేదని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి దుయ్యబట్టారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. రాష్ట్రంలో కాకినాడ పోర్టు ఒక్కటే కాదు.. కృష్ణపట్నం పోర్టును గుంజుకున్నారు.

ప్రభుత్వ ఆధీనంలో అత్యధిక లాభాలు గడించే గంగవరం పోర్టును అప్పనంగా అమ్మేశారు. కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఏపీని పోర్టులకు హబ్‌గా మార్చే పాలసీలు సరే. మరి గంగవరం పోర్ట్ సంగతేంటి..? ప్రతి ఏటా దాదాపు రూ.2వేల కోట్ల లాభాలు గడించే పోర్టును గత వైసీపీ ప్రభుత్వం 2021లో అదానీకి రాసి ఇచ్చింది.

నికర ఆర్థిక నిల్వలతో పాటు.. రూ.9వేల కోట్ల విలువజేసే 10 శాతం వాటాను కేవలం రూ.640 కోట్లకు పుట్నాల కింద అమ్మారు. 2,800 ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను అదానీకి కట్టబెట్టారు. బీవోటీ కింద ఇంకో 15 ఏళ్లలో పూర్తిగా ప్రభుత్వపరం అవ్వాల్సిన పోర్టు అది.



అదానీకి కట్టబెట్టేటప్పుడు ఎలాంటి టెండర్లు లేవు. కళ్ళు మూసీ తెరిచేలోగా అన్ని అనుమతులు ఇచ్చేశారు. పైగా మిగతా పోర్టుల అభివృద్ధికి ఆ నిధులు ఉపయోగం అని బుకాయించారు. ప్రతిపక్షంలో ఉండగా గంగవరం పోర్టుపై చెప్పిన మీ మాటలకు, ఇచ్చిన హామీలకు, ఇప్పుడు అమలు చేస్తున్న విధానాలకు ఎంతమాత్రం పొంతన లేదు. గంగవరం పోర్టులో ప్రభుత్వానికి ఉన్న వాటాను వెనక్కు తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## ఆర్టీసీ విలీనం తర్వాత సమస్యల పరిష్కారానికి కార్యాచరణ!

- సిబ్బంది, సంస్థ నిర్వహణలో ఉన్న విధివిధానాలపై సమీక్ష
- అవసరాలకు అనుగుణంగా నూతన బస్సులు కొనుగోలు చేయాలి
- ఏపీఎస్ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష.

**అమరావతి, మహానాడు:** గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత నుండి అనేక సమస్యలు వెంటాడుతున్నాయని, విలీన అనంతరం సమస్యలు పరిష్కరానికి కార్యచరణ చేయాలని, సిబ్బంది, సంస్థ నిర్వహణలో సరైన విధివిధానాలు అవలంబించాలని, అవసరాలకు అనుగుణంగా నూతన బస్సులు కొనుగోలు చేయాలని, ఆర్టీసీపై రుణభారం తగ్గింపునకు ప్రయత్నాలు దిశగా కార్యాచరణ రూపొందించాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో సమీక్షా నిర్వహించారు. టికెట్(కోర్) రాబడి, నాన్-టికెట్(నాన్-కోర్) ఆదాయాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోనున్నట్టు, ఆదాయాన్ని పెంచుకోవడానికి బీవోటీ, ఇతర వాణిజ్య ప్రాజెక్టుల కోసం ఉపయోగించాల్సిన భూముల వివరాలపైన, అదేవిధంగా బీవోటీ/ఇతర ప్రాజెక్ట్‌లకు



సంబంధిచిన అంశాలపై ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరించబడిన వాణిజ్య ప్రతిపాదనలు/అభివృద్ధి పనుల వివరాలు, వాటికి సంబంధించిన ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికల పైన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు కొనుగోలు/సంబంధిత ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళిక, స్క్రాపింగ్ కోసం వర్గీకరించిన పాత బస్సులను వేలం చేసే విధానంలోని నిబంధనలు సంబంధిత కొత్త విధానల అమలుపై , అద్దె బస్సుల ఆదాయం మెరుగుపరచడానికి ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు.

రిప్లేస్ చేయాల్సిన హైర్ బస్సుల వివరాలు, సర్వీసుల పెంపుదల, కొత్త అద్దె బస్సులు ప్రవేశ పెట్టాలని, ఉద్యోగులు సమస్యలను అసోసియేషన్ల ద్వారా పరిష్కార అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఫైనాన్షియల్ అడ్వైజర్ పాల్గొన్నారు.

## ప్రయాణికుల కష్టాలు తీరుతాయ్!

- 1,600 కొత్త బస్సులు వస్తున్నాయి..
- ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ వెల్లడి

**విజయవాడ:** రాష్ట్ర ప్రభుత్వం 1,600 నూతన బస్సులు కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్టు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ వెల్లడించారు. వీటిలో ఇప్పటికే 900 బస్సులు అందుబాటులోకి వచ్చాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విజయవాడ బస్ డిపోలో నూతన బస్ సర్వీసులను కొనకళ్ల ప్రారంభించారు. కొత్తగా కొనుగోలు చేస్తున్న 1,600 బస్సులను రాష్ట్రవ్యాప్తంగా నడపనున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. ఆర్టీసీని తిరిగి లాభాల బాటలోకి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కొనకళ్లు చెప్పారు. ఇందుకు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్లు, అధికారులతో కలిసి కార్యాచరణ రూపొందించినట్లు కొనకళ్ల వెల్లడించారు. ముందుగా దెబ్బతిన్న బస్టాండ్లలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన చెప్పారు. ఏపీలో ఎలక్ట్రికల్ బస్సులను పెద్దస్థాయిలో నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నట్టు ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. త్వరలోనే మహిళలకు శుభవార్త చెబుతామని ఆయన చెప్పారు.



మరికొన్ని రోజుల్లో ఉచిత బస్సు పథకంపై విధివిధానాలు ప్రకటించి, పథకం అమలు చేస్తామని శుభవార్త చెప్పారు కొనకళ్ల. ప్రైవేటు బస్సులకు దీటుగా ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు.

ఆర్టీసీ కార్మికులకు సైతం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యలను పరిశీలించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరానికి కృషి చేస్తామని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని కొనకళ్ల మండిపడ్డారు. ప్రస్తుతం సమస్యలన్నిటినీ పరిష్కరించి, ఆర్టీసీని లాభాల బాట పట్టించడమే తమ ప్రధాన ధ్యేయమని నారాయణ చెప్పారు.

## కూటమి ప్రభుత్వంతోనే అత్యుత్తమ క్రీడా విధానం

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** దేశంలోని మిగిలిన ఏ రాష్ట్రాలతో పోల్చినా ఆంధ్రప్రదేశ్‌లోనే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యుత్తమ క్రీడా విధానం అమల్లోకి రాబోతోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. క్రీడాకారులకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిం చేలా తీసుకుని వచ్చిన నూతన విధానంపై అన్నివర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని అన్నారాయన.

ఈ నేపథ్యంలోనే తన నియోజవర్గం పరిధిలోని విద్యార్థినీవిద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించా లని, అత్యుత్తమ క్రీడాకారులకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఎంశ్రీ



జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ శావల్యా పురం క్రీడాకారులు ఆంజనేయులును కలిశారు. రాష్ట్రస్థాయి బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఛాంపియన్ షిప్ సాధించిన సందర్భంగా వారందరిని అభినందించారు.



## 36 ఏళ్లకే.. పార్లమెంట్ తొలి వరుసలో సిక్కోలు రాము

న్యూఢిల్లీ,మహానాడు:

అతి పిన్న వయసులోనే పార్లమెంటులో ముందు వరుసలో కూర్చునే అరుదైన రికార్డును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సొంతం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ రికార్డు తన తండ్రి కింజరాపు ఎర్రనాయుడు పేరు మీద ఉండగా, దీనిని రామ్మోహన్ నాయుడు తిరగరాశారు. కేంద్ర కేబినెట్ లో ముఖ్యమైన శాఖలకు మాత్రమే దక్కే ఈ ఘనత దక్కడం పట్ల.. ఆయన స్పందించారు. తెలుగు వారికి, శ్రీకాకుళం ప్రజలకు దక్కిన గౌరవంగా ఆయన దీనిని అభివర్ణించారు.

## అనంతపురంలో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రం ఓకే

అనంతపురంలో విమానాశ్రయం ఏర్పాటుపై ముందడుగు పడింది. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. దీని నిర్మాణానికి 1,200 ఎకరాలు కేటాయించాలని కేంద్ర మంత్రిత్వశాఖ రాష్ట్ర సర్కారును కోరినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. పేరో భూమి చూపిన వెంటనే తదుపరి కార్యాచరణ మొదలుకానుంది. అనంతపురం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ భూమి కేటాయిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

### ద్వారకా తిరుమల చిన్న వెంకన్న

## ఆలయంపై ఎగిరిన డ్రోన్!

**ద్వారకా తిరుమల, మహానాడు:** ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయంపై ఒక డ్రోన్ చక్కర్లు కొట్టడంతో కలకలం రేగింది. ఆలయంపై డ్రోన్ ఎగరవేసిన యూట్యూబర్‌పై కేసు నమోదైంది. ఓ యూట్యూబర్ చిన్న వెంకన్న ఆలయ పరిసరాలను డ్రోన్ కెమెరాతో వీడియోను రికార్డ్ చేశాడు. ఆ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియాలో పోస్టు చేయగా వైరల్ అయ్యాయి. ఈ డ్రోన్ వ్యవహారంపై ఆలయ అధికారులు సీరియస్‌గా స్పందించారు. యూట్యూబర్ తీరుతో ఆలయ భద్రతకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆలయ ఏఈవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్వారకా తిరుమల ఆలయ పరిసరాల్లో డ్రోన్లతో షూటింగ్‌లపై నిషేధం ఉంది. అయినా సరే పట్టపగలే యూట్యూబర్ డ్రోన్ ఎగురవేసి షూట్ చేసిన వీడియోను వైరల్ చేశాడు. అంతేకాదు ద్వారకా తిరుమల ఆలయ అభివృద్ధి పనులు కూడా వీడియో రికార్డు అయ్యాయి. అయితే, నిషేధిత ప్రాంతంలో డ్రోన్ ఎగురవేస్తుంటే ఆలయ అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విభిన్న రంగాల్లో ప్రతిభాపాటవాలు చాటుతున్న విభిన్న ప్రతిభావంతులకు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అండగా ఉంటోంది. త్రిచక్ర మోటారు వాహనాలు, ఆర్థిక ఆసరా అందించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల పింఛన్ రూ.6,000కి పెంచాం. దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం. అవకాశాలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.**

## స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం

**తిరుపతి, మహానాడు:** తిరుచానూరు శ్రీ ద్మావతి పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది.

కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఎస్ ఇ- 3 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024 ||

## ఫైబర్ నెట్‌ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచన

- చైర్మన్ జీవీ రెడ్డి

**విజయవాడ, మహానాడు:** రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి జీవీ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబును వెలగపూడి సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాష్ట్రంలో ఫైబర్ నెట్ లో జరిగిన, జరుగుతున్న పరిణామాలను వివరించామని, పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఏపీ ఫైబర్ నెట్ సేవలను రాష్ట్రంలో విస్తృత పరచాలని సూచించారన్నారు.

అలానే కనెక్టివిటీని పెంచుతూ ప్రజలకు అందు బాటులో తీసుకురావాలని సూచించారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు అందించాలని దానికి ప్రణాళిక రూపొందించాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారన్నారు.



## ప్రతిపక్ష నేతల ప్రశ్నలకు పెమ్మసాని ధీటైన సమాధానాలు!

**న్యూఢిల్లీ,మహానాడు:**
యూపీఏ, డీఎంకే వంటి పార్టీ నాయకులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రాకు చెందిన గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ



మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ధీటైన సమాధానం ఇచ్చారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కేటాయింపులు, ఉపాధి హామీ పథకాల కింద అందిస్తున్న నగదు, ఎన్డీఏ గవర్నమెంట్ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, రూరల్ డెవలప్మెంట్ శాఖకు కేటాయిస్తున్న నిధులు అంటూ వరుస అంకెల గణాంకాలను సభ ముందు ఉంచారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఆరో రోజున సమావేశం జరిగింది.

రూరల్ డెవలప్మెంట్ శాఖలోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద కేటాయించిన, మంజూరు చేసిన, మంజూరు చేయాల్సిన నిధుల కేటాయింపుల గురించి పార్లమెంట్లో మంగళవారం సుదీర్ఘ చర్చలు జరిగాయి. కేరళకు చెందిన అలప్పుజ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ కే.సీ వేణుగోపాల్, తమిళనాడులోని శ్రీ పెరుంబదూర్ లోక్ సభకు చెందిన డీఎంకే పార్లమెంట్ సభ్యుడు టి. ఆర్ బాలు, తమిళనాడులోని తిరువల్లూరుకు చెందిన కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ అలాగే హిమాచల్ ప్రదేశ్ కు చెందిన ఎంపీ అనురాగ్ సింహ్ ఠాకూర్ లు పార్లమెంటుకు ప్రశ్నాస్త్రాలు సంధించారు. కాగా ఆ శాఖ మంత్రి అయిన పెమ్మసాని స్పందిస్తూ వరుస గణాంకాలను సంబంధిత ఎంపీలకు వివరించారు.

## బీసీ కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు!

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి, మహానాడు:** బీసీ కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులూ కేటాయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎమ్మెల్యే అరవింద్ బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి సహా బీసీ సంఘాల నాయకులు మంగళవారం కలిశారు. ఈ నెల ఆరో తేదీన కృష్ణా జిల్లా



అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న తన ఆత్మీయ అభినందన సభకు హాజరుకావాలని మంత్రి సవితను అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు కోరారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత పాపారావును మంత్రి సవిత అభినందించారు. టీడీపీ ఆది నుంచి బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్లన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. వైసీపీ నేతలకు రాజకీయ ఉపాధి కల్పించడానికే జగన్ బీసీ కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించారన్నారు. వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్పొరేషన్ల చైర్మన్లు పాపారావుకు, వెంకటగురుమూర్తికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు దేవుళ్ల మురళి, కేసన శంకరరావు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణంపై జగన్ సర్కారు నిర్లక్ష్యం...

- రూ.286.78 కోట్ల డ్యామేజ్!
- రాష్ట్ర సచివాలయంలో 13వ ఇ-క్యాబినెట్ సమావేశం వెల్లడి

**అమరావతి, మహానాడు:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో 13వ ఇ-క్యాబినెట్ సమావేశం మంగళవారం జరిగింది. పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వివరాలను సచివాలయం నాలుగో భవనంలోని ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మీడియాకు వివరించారు. రాష్ట్ర సమాచార పౌర సంబధాల శాఖ సంచాలకుడు హిమాన్షు శుక్లా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తొలుత కొలుసు పార్థసారధి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడానికి కావలసిన కొన్ని ముఖ్యమైన పాలసీలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వాటిలో ముఖ్యమైనవి ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జీసీసీ) పాలసీ (4.0) - 2024-2029, ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్, అపెరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ (4.0) - 2024-29, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ పాలసీ (4.0) - 2024-29 లు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీ కి గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో ఈ పాలసీ ని తీసుకొచ్చాం. అంతర్జాతీయ సామర్థ్య కేంద్రాలు నేడు ప్రపంచ వ్యాపార రంగంలో కీలకంగా మారాయి. సాంకేతిక వ్యాపార పరిభాషలో వీటిని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) అంటారు. కొన్ని కీలక విధుల నిర్వహణకు బహుళజాతి సంస్థలు (ఎంఎన్‌సీలు) విదేశాల్లో ఏర్పాటు చేసే కేంద్రాలివి.. రిమోట్ వర్క్, హైబ్రిడ్ వర్క్, కో-వర్కింగ్ స్పేస్‌ల వంటి అత్యాధునిక సర్వీస్ డెలివరీ మోడళ్లను ఏర్పాటు చేయడం ఈ పాలసీ లక్ష్యం.

నూతన ఆవిష్కరణలు, గిగ్ ఎకానమీ, వ్యవస్థాపకత, స్థిరమైన ఆర్థిక అభివృద్ధికై పెద్ద ఎత్తున సాంకేతిక ఆధారిత విద్యార్థులను, ప్రతిభావంతులైన వర్క్ ఫోర్స్‌ను, సహాయక ప్రభుత్వ విధానాలతో సహా ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక ప్రయోజనాలను ఉపయోగించుకోవడానికి ఈ విధానం ప్రయత్నిస్తుంది. స్వర్ణ ఆంధ్ర విజన్‌ఏ2047 లో భాగంగా రాష్ట్రం ప్రతిష్ఠాత్మకమైన "ఒకే కుటుంబం, ఒక పారిశ్రామిక వేత్త" లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

మౌలిక సదుపాయాలను సత్వరమే సృష్టించడానికి ప్రభుత్వం కో-వర్కింగ్ స్పేస్‌లు, పొరుగు వర్క్ స్పేస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని భావిస్తున్నది. ఇందుకు ప్రోత్సాహకాలను కూడా పెద్ద ఎత్తున అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కో వర్కింగ్ స్పేస్ అంటే ఒక సెంటర్ ను ఏర్పాటు చేసి అక్కడే ఐటి కంపెనీ, షాపింగ్ కాంప్లెక్సు, ఎంటర్టైన్మెంట్ ను ఏర్పాటు చేస్తారు.

తిరుపతి, వైజాగ్, విజయవాడ, అమరావతి తదితర పెద్ద కేంద్రాల్లో పొరుగు వర్కింగ్ స్పేస్ సెంటర్లను ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నాం. ఈ పొరుగు వర్కింగ్ స్పేస్ సెంటర్లకు అనుబంధంగా గ్రామాల్లో, మండలాల్లో కో-వర్కింగ్ స్పేస్ సెంటర్లు పనిచేస్తాయి. ఆయా ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత పనిచేసే వాతావరణాన్ని ఈ సెంటర్ల ద్వారా కల్పిస్తాం.

ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్, అపెరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ 4.0, 2024-29 ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉద్యోగాలు కల్పించే రంగం ఇది. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్, గార్మెంట్స్ పాలసీని ప్రభుత్వం రూపొందించింది. 2024 - 2029 కాలంలో రాష్ట్రం నుంచి వస్త్ర ఎగుమతుల్ని 1 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఈ రంగంలో మంచి నైపుణ్యం కలిగిన ఉన్న పద్మశాలీలు, చేనేత కార్మికుల ఉపాధి అవకాశలు మెరుగుపర్చేందుకు ఈ పాలసీ ఎంతగానో దోహదపడుతుంది.

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ పాలసీ 4.0 (2024-29) ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

975 కిలో మీటర్ల పొడవైన తీర ప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ స్థాయి సముద్ర తీర రాష్ట్రంగా అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఈ మారిటైమ్ పాలసీని రూపొందించారు. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధితో పాటు సమీప ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు




అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం.

గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖకు చెంది 24 మాసాల కాంట్రాక్టు పీరియడ్ కలిగి ఉన్న కొన్ని మంచినీటి సరఫరా ప్రాజెక్టుల ధరల సర్దుబాటు కోసం జారీ చేసిన నీటి వనరుల (సంస్కరణలు-1) అమలుపై చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖ ప్రతిపాదనల మేరకు శ్రీకాకుళం జిల్లా ఉద్దానం , వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం, కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గాల్లో మూడు నీటి సరఫరా ప్రాజెక్టుల ధర సర్దుబాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ, ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, పథకాలను ప్రస్తుత యూనిట్ విలువ, పద్ధతితో కొనసాగించడానికి, పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పీఎంఏవై అర్బన్ 1.0 పథకం కొనసాగింపు, ప్రస్తుత యూనిట్ ధరతో ఇళ్లను పూర్తి చేయడం, 3 ఎంపికల కింద నిర్మాణంలో ఉన్న పద్ధతి, మెటీరియల్ సరఫరా, కొత్త ఇసుక విధానాన్ని అనుసరించడం, డ్రోన్‌లను ఉపయోగించి పెద్ద లేఅవుట్‌లలో నాణ్యత పరీక్ష నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది.

ఆమోదించబడిన ఆంధ్రప్రదేశ్ క్రీడల పాలసీ 2024-29 సవరణలపై చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున పెట్టు బడులు రాబట్టేందుకు ఆంధ్రప్రదేశ్ క్రీడల పాలసీ 2024-29 సవరణ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద, హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్, 1956 బోర్డుల నామకరణాన్ని మార్చడంతో పాటు నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ యాక్ట్ 2020 (కేంద్ర చట్టం నెం. 14 ఆఫ్ 20)కి అనుగుణంగా బోర్డును పునర్నిర్మించడానికి చేసిన ప్రతిపాదనలకు మండలి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పిలవబడుతున్న ఆంధ్రా బోర్డు ఆఫ్ ఆయుర్వేదాన్ని ఇకపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ గా ఉంటుంది. అలాగే ఆంధ్రా బోర్డు ఫర్ హోమియోపతిని ఇకపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ హోమియోపతిగా పిలవబడుతుంది.

ఆమోదించబడిన ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ 2024-2029 సమగ్ర వెర్షన్ ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

పర్యాటకంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలబెట్టేలా.. భారీగా పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా రాష్ట్రంలో కొత్త పర్యాటక విధానం రూపొందించాం. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు తోడు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులను ప్రోత్సహించనున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ టూరిజం సర్క్యూట్లను ఏర్పాటు చేయనున్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వడం ద్వారా కొత్త ఉద్యోగాల కల్పనకు వీలవుతుంది..

ఆంధ్రప్రదేశ్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 (2024-29) ఆమోదం కోసం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిని ఎలక్ట్రిక్ మొబిలిటీ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీకి ఆమోదం తెల్పడం జరిగింది. ఈ నూతన పాలసీ ద్వారా రూ. 30,000 కోట్లు పెట్టుబడులు, దాదాపు 60,000 ఉద్యోగాలు వస్తాయని అంచనా.. ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలుపై వివిధ రాయతీలను కూడా ప్రభుత్వం ప్రకటించింది.

రియల్-టైమ్ గవర్నెన్స్ 4.0 అమలు కోసం, ఆర్ఎఫ్‌పీఎస్ ఫ్లోటింగ్ కోసం అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పౌరసేవలను సులభతరం చేయడం, పాలనలో వేగం పెంచడమే లక్ష్యంతో రియల్-టైమ్ గవర్నెన్స్ 4.0 అమలు చేయటానికి ప్రతిపాదించడం జరిగింది. వాట్సాప్ ద్వారా అనేక ధృవీకరణ పత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

డాటా ఇంటిగ్రేషన్, అనలటిక్స్ అండ్ గవర్నెన్సు హబ్ గా తీర్చిదిద్దడం, ప్రొడెక్టు డవలెప్మెంట్ హబ్, మల్టీసోర్సు విజ్యువల్ ఇంటెలిజెన్సు హబ్, ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్సు, డీప్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్, పీపుల్స్ పెర్షప్షన్ హబ్ ఏర్పాటుతో పాటు వాతావరణ సంబందిత అంశాల విశ్లేషణకై అవేర్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

ప్రతి సంవత్సరం డిసెంబర్ 15న అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని "ఆత్మర్పణ దినోత్సవం"గా పాటించాలని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలను రూపొందించాలనే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వారి జీవిత చరిత్రను నేటి తరానికి తెలిపే విధంగా ఒక లఘు చిత్రాన్ని రూపొందిస్తాం. ఆయన జన్మ స్థలంలోని వారి ఇంటిని ఒక మంచి మ్యూజియంగా తయారు చేస్తాం.

రూ.51 వేల కోట్ల ప్రాజక్టు అయిన జల్ జీవన్ మిషన్ అమలు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య దోరణిని వహించింది. అయితే అటు వంటి ప్రాజక్టును పునఃప్రారంభించేందుకు ఉప ముఖ్యమంత్రి చర్యలు తీసుకోనున్నారు. అయిదేళ్ళ కిందట ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం వల్ల రాష్ట్రంపై ఎంతో ఆర్థిక భారం పడింది.

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో అమరావతి రాజధాని అభివృద్ధికి అనేక పనులు చేపట్టి కొంత మేరకు ఒక కొలిక్కి తీసుకువచ్చాం. గత ప్రభుత్వం మూడు ముక్కల ఆట ఆడి ఈ అమరావతి రాజధాని అభివృద్ధి పనులను పక్కన పడేసింది. గత ఐదేళ్లూ ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. ఆ పనులు ఆగిపోయినా ఏజెంట్లను అలాగే ఉంచారు.. వారి మిషనరీ ఇక్కడే ఉండిపోయింది. అప్పట్లో ఇచ్చిన టెండర్ల రేటుకు ఇప్పుడు చేయలేమని కాంట్రాక్టర్లు అంటున్నారు. సుమారు రూ.286.78 కోట్ల డ్యామేజ్ జరిగింది. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన ఆరు మాసాల్లోనే అనేక కమిటీలు వేసి అభివృద్ధి పనుల నిర్వహణకు అడ్డుగా ఉన్న ఆటంకాలను, చట్టపరమైన సమస్యలను పరిష్కరించాం.

ఈ నేపథ్యంలో రూ.11,471 కోట్ల పనులకు పాత టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ అథారిటీలో ఆమోదించిన వాటిని నేడు కేబినెట్ అప్రూవల్ లభించింది. నిర్మాణ పనులు మళ్లీ చేపడుతుండటం వల్ల భారంతోపాటు రేట్లు కూడా భారీగా పెరిగిపోయాయి.

అమరావతి రాజధానిలో ట్రంక్ రోడ్డు, లే అవుట్ రోడ్ల నిర్మాణాలు వంటి చాలా పనులను చేపట్టామని, కానీ గత ప్రభుత్వంలో పనులు చేయకపోగా ఉన్న రోడ్లను, ఏసీలు, డోర్‌లను తీసుకువెళ్లిపోయారన్నారు. ఇప్పుడు టెండర్లు పిలవడం వల్ల జీఎస్టీ రూ.452.35 కోట్లు పెరిగిందన్నారు. 360 కిలో మీటర్లు ట్రంక్ రోడ్లకు ఎస్టిమేషన్ రూ.460 కోట్లు పెరిగాయన్నారు. 1200 కిలో మీటర్లు లే అవుట్ రోడ్లు, 3600 అపార్ట్‌మెంట్లు కూడా ఈ నిర్మాణ పనుల్లో ఉన్నాయన్నారు. అడ్మినిస్ట్రేటివ్ టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలకు ఈ నెలాఖరులోగా టెండర్లు పిలుస్తామన్నారు. అప్పట్లో రూ. 41వేల కోట్లు బడ్జెట్‌గా వేస్తే ఇప్పుడు 30 శాతం పెరిగిందన్నారు. ఏదేమైనా ఇప్పుడు చేపడుతున్న నిర్మాణ పనులు మూడేళ్లలో పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.

# డిసెంబర్ రెండో వారంలో సీఎం చంద్రబాబు పోలవరం పర్యటన

- పోలవరం నిర్మాణంపై అదే రోజు షెడ్యూల్ విడుదల చేయనున్న ముఖ్యమంత్రి
- పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ బకాయిలు రూ.996 కోట్ల విడుదలకు ఆదేశాలు
- ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ మంచినీరందించేలా నదుల అనుసంధానం, వాటర్ పాలసీ
- డిసెంబర్-జనవరిలో హంద్రీ-నీవా, చింతలపూడి, వెలిగొండ ప్రాజెక్టుల పనులు ప్రారంభం
- రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి, మహానాడు:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ మంచినీరందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం, ఇతర ప్రాజెక్టులు, నదుల అనుసంధానం, వాటర్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ రివ్యూ చేపట్టినట్టు తెలిపారు.

### సీఎం పోలవరం పర్యటన

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారని, అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను విడుదల చేస్తారన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ,




ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారన్నారు. దీనిపై 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేస్తామన్నారు.

ఈ అయిదు నెలల్లోనే రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయి అవగాహనతో షెడ్యూల్ రిలీజ్ చేసే స్థాయికి చేరుకోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఒక్కొక్క సాంకేతిక సమస్యలను అధిగమిస్తామని, ఇప్పటికే ప్రాజెక్టుల డిజైన్లకు సూత్రప్రాయంగా అనుమతులు లభించాయన్నారు. పోలవరం ఆర్అండ్ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి ఛత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రకు అందిస్తామన్నారు.

### హంద్రీ-నీవా

హంద్రీ-నీవా ప్రాజెక్టు రాయలసీమకు లైఫ్ లైన్ వంటిదన్నారు. అటువంటి ప్రాజెక్టు గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదన్నారు.

హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలుస్తామన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు. డిసెంబర్-జనవరి నెలల్లో హంద్రీ-నీవా పనులు ప్రారంభిస్తామన్నారు.

### చింతలపూడి

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇరిగేషన్ విషయంలో రాష్ట్రం 50 ఏళ్ల అంధకారంలోకి నెట్టివేసిందన్నారు. నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి మంచినీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ అన్నారు. అటువంటి చింతలపూడిపై గత పాలకులు కుట్రలు చేశారన్నారు. వారి పాలనలోనే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో మూడేళ్ళు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు.

### వెలిగొండ

ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లూ పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలు-అసత్యాలు వెల్లడించారన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించినట్టు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే గత పాలకులు రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

### వాటర్ పాలసీ

తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్ద పీట వేసేలా..ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ మంచినీరందించేలా వాటర్ పాలసీ తీసుకువస్తామన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలన్నా లక్ష్యంతో.. వరదలొచ్చినా, కరువు కాటకాలొచ్చినా రాష్ట్రాన్ని కాపాడాలన్న ముందు చూపుతో వాటర్ పాలసీ తీసుకువస్తామని తెలిపారు. అదే వాటర్ మేనేజ్‌మెంట్, అదే వాటర్ పాలసీ అని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు.

### నదుల అనుసంధానం

ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా .. సవాళ్లెన్ని ఎదురైనా గోదావరి - కృష్ణా - పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని గోదావరి - కృష్ణా - బనకచర్ల ప్రాజెక్టు ఇదొక గేమ్ ఛేంజర్ అని స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను మళ్లించి ప్రతి ఎకరాకూ సాగునీరందించాలంటే నదుల అనుసంధానం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రం రూపు రేఖలు మార్చే నదుల అనుసంధానాన్ని 2-3 ఏజెన్సీలతో తక్కువ ఖర్చుతో చేపట్టేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024 ||



## సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నేత గౌతమ్ రెడ్డి!

**విజయవాడ, మహానాడు:** హత్యాయత్నం కేసులో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్‌కు వైసీపీ నేత గౌతమ్ రెడ్డి వచ్చారు. ఏసిసి స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో గౌతమ్ రెడ్డిని పోలీసులు విచారించారు. మళ్ళీ ఈ నెల ఏడో తేదీన విచారణకు రావాలని పోలీసులు సూచించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో నన్ను చంపేందుకు పోలీసు కమిషనర్ ప్రయత్నించారు.... పోలీసులు అర్ధరాత్రి సమయంలో మా ఇంట్లోకి అక్రమంగా దొంగల్లాగా చొరబడ్డారు... ఈ గొడవకు నాకు ఎటువంటి సంబంధం లేదు. వివిధ బ్రాహ్మణ సంఘాలు తీర్మానించిన తర్వాతే ఆ స్థలాన్ని కొన్నాను. కోర్టులో ఈ కేసు ఉన్నందున నేను మాట్లాడలేను. నామీద టిడిపి ప్రభుత్వం కేసు నమోదు చేయించింది. ఈ కేసుకు నాకు ఎటువంటి సంబంధం లేదని ఆయన విచారణలో పోలీసులకు చెప్పినట్టు తెలుస్తోంది.



## తెలంగాణలో ఆటోల బంద్!

**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు బంద్ పాటించనున్నారు. ఉచిత బస్సు పథకంతో తాము నష్టపోతున్నామని, పెండింగ్ లో ఉన్న తమ సమస్యలకు పరిష్కారం చూపాలని వారు రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల బంద్‌కు పిలుపునిచ్చారు. అలాగే ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఆటో డ్రైవర్లు తెలిపారు.



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తన సోదరుడి కూతురు వివాహానికి ఆహ్వానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..



రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,సీతక్క

ఈనెల 5 వ తేది ఇందిరా మహిళా శక్తి బజార్ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను ఆహ్వానించిన మంత్రులు

## సౌదీలో చిక్కుకున్న యువతను స్వదేశానికి తీసుకొస్తాం

**- ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**అమరావతి, మహానాడు:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన 16 మంది యువకులు సౌదీ అరేబియాలో చిక్కుకున్నారు. ఏజెంట్ల ద్వారా మోసపోయిన జిల్లా యువకులను తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఏ పీ ఎన్ ఆర్ టి విభాగం ద్వారా సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయంతో ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నాం. జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో స్థానిక జిల్లా కలెక్టరును అప్రమత్తం చేశాం.

జిల్లా కలెక్టరును విదేశాంగ శాఖ ఉన్నతా ధికారులతో ఈ విషయంపై సంప్రదింపులు జరపాల్సిందిగా ఆదేశాలు ఇచ్చామని ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బాధితుల బంధువులు ఆందోళన చెందవద్దని వారిని త్వరగా ఇంటికి తీసుకొస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. మా కార్యాలయం ద్వారా సౌదీ అరేబియా లోని తెలుగు సంఘాలతో సంప్రదింపులు జరిపి వారు క్షేమంగా ఉండేలా, వారికి భారత ఎంబసీ భోజనాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## బియ్యం స్మగ్లింగ్ సంగతిని గతంలోనే బీజేపీ చెప్పింది

- అయినా.. వైసీపీ సర్కారు స్పందించలేదు
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు

**విజయవాడ, మహానాడు:** కాకినాడలో ప్రైవేట్ పోర్ట్‌ని ఆధారం చేసుకుని గత ప్రభుత్వం మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బియ్యం దందాకి తెరలేపింది. పీడీఎస్ బియ్యాన్ని కలెక్ట్ చేసి విదేశాలకి ఎగుమతులు చేస్తున్న విషయాన్ని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళింది... ఆ చైర్మన్‌ని తొలగించాలని డిమాండ్ చేసినట్టు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, సోము వీర్రాజు గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం 'వారధి'కి హాజరై, విలేఖర్లతో మాట్లాడారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి నాదెండ్ల మనోహర్ అలాగే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టులో జరుగుతున్న అవకతవకలపై తనిఖీలు నిర్వహించారు. అక్కడ అవినీతి తెలుసుకున్నాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ షిప్ ని సీజ్ చేయమన్నారు. నాసిరకం బియ్యాన్ని సప్లై చేసి, విదేశాలకి పంపించే విధంగా పోర్ట్ ని వినియోగించుకున్నారు. గత ప్రభుత్వం రైతులని మోసం చేస్తూ, మరొక పక్క ప్రజలని మోసం చేసిందని వీర్రాజు ఆరోపించారు. మహారాష్ట్ర ప్రజలు బీజేపీ ని నమ్మి మంచి తీర్పు ని ఇచ్చారు. ప్రపంచంలోనే ఒక పెద్ద రాజకీయ శక్తి గా బీజేపీ ఎదిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు పెద్దారెడ్డి గారి 'మైకా'యస్వాహా!

**మొదటి పేజీ తరువాయి..**

తెల్లరాయి నిక్షేపాలు అధికం. అప్పట్లో దీనికి పెద్ద డిమాండు ఉండేది కాదు. అయితే ఇటీవలి కాలంలో వీటికి డిమాండ్ వచ్చింది. చైనాలో అయితే దీనికి యమా డిమాండ్ ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని టన్ను ధర, లక్ష నుంచి లక్షన్నర వరకూ పలుకుతోంది.

వెంకటగిరి నియోజవర్గంలో దొరికే మైకా నాణ్యతకు, బయట మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అయితే గత వైసీపీ సర్కారులో నాటి యువ మంత్రికి, మైకా వ్యవహారాలు ధారాదత్తం చేశారు. తవ్వకాలు-అమ్మకాలన్నీ ఆయన శాసించినట్లే నడిచింది. రెండేళ్ల రాయబారం తర్వాత, టన్నుకు ఇంత ఇచ్చి తవ్వుకుని ఎగుమతి చేసుకునే అవకాశం కల్పించారు.

ఈ వ్యాపారంలో అన్ని పార్టీలవారూ ఉన్నారట. ప్రధానంగా సైదాపురం మండలంలో దొరికే ఈ మైకా వ్యాపారంలో, కమ్మ సామాజికవర్గ వ్యాపారులే ఎక్కువ. వీరంతా దాదాపు 60-70 ఏళ్ల నుంచి ఈ ఎగుమతుల వ్యాపారంలో ఉన్నారు. అంట తరాల నుంచి ఇదే వ్యాపారంపై ఆధారపడ్డారన్నమాట. ఓ రాజాగారికి సైతం ఇక్కడ గనులున్నా.. ఆయన తన చెన్నై ఖర్చుల కోసం మాత్రమే అప్పుడప్పుడు తవ్వకాలు చేసి, అమ్ముకుంటారట. అలాంటిది ఆయన వద్ద కూడా క ప్పం కట్టించుకున్న వైనం ఆశ్చర్యపరిచింది.

జగన్ జమానాలో అడ్డగోలుగా జరిగిన మైకా అక్రమ తవ్వకాలు-రవాణాపై మాజీ మంత్రి, ఇప్పటి సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దీక్షలు చేశారు. వాటికి అడ్డుపడి పోలీసులకు పట్టించారు. హిత్రాలను దింపి, ఆయన దీక్షను అడ్డుకున్నారు. చివరకు మ్యాప్‌ల సాయంతో వాటి అక్రమ తవ్వకాలు-రవాణాపై ప్రధానికి ఫిర్యాదు చేశారు. దానితో స్పందించిన పీఎంఓ, వాటి వివరాలు, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని జగన్ సర్కారును ఆదేశించింది. దానితో ఆ దందాకు తెరపడింది. గమ్మతేమిటంటే.. సోమిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదులపై, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోవడం! ఇదీ నెల్లూరుజిల్లాలో మైకా గనులకు సంబంధించిన కథ.

అయితే కూటమి వచ్చిన తర్వాత ట్క'మెకా'సురుల పీచమణిచేస్తారని అంతా భావించారు. టన్నుకు ఇంత అంటూ విధించిన కప్పంను ఎత్తేస్తారని వ్యాపారులు ఆశపడ్డారు. వచ్చిన నష్టాలు పూడ్చుకోవచ్చని ఆశించారు. అందుకు భిన్నంగా.. అందరి అంచనాలకు భిన్నంగా... అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న మాదిరిగా, ఈ వ్యాపారంపై ఓ 'నెల్లూరు పెద్దారెడ్డి'గారు కన్నేశారు.

తనకు ఆల్రెడీ పెద్దమనిషి, డబ్బులకు కక్కుర్తిపడరు. వేలకోట్ల వ్యాపార సామ్రాజ్యాలు ఉన్నాయనే పేరున్నందున.. దానిని అలాగే కాపాడుకుంటూనే, నెల్లూరు కార్పొరేషన్‌లో వైసీపీ అధికారంలో ఉండగా సెటిల్‌మెంట్లు, బెట్టింగ్‌లలో కింగ్ అయిన ఓ బెట్టింగ్‌రాజాను రంగంలోకి దింపారు. అంటే డబ్బు-పెట్టుబడి అంతా తనదే అయినప్పటికీ.. పేరు, ముసుగుమాత్రం నెల్లూరు బెట్టింగ్‌రాజాదన్నమాట. ఇదోరకమైన తెలివైన వ్యాపారం. ఆ ప్రకారంగా నెల్లూరు పెద్దారెడ్డికి.. ఉన్న పేరూ పోదు. వ్యాపారంతో ఆదాయానికి ఆదాయం అన్నమాట. తెలివంటే రెడ్డిగారిదే!





రెండేళ్లలో ఫ్యాక్టరీ నిర్మించేందుకు సిద్ధమవుతున్న నెల్లూరు పెద్దారెడ్డిగారు, అందుకు ముందస్తు సంపాదనకు బ్రహ్మాండమైన వ్యూహరచన చేశారు. ఇప్పటివరకూ ఆమూడు నియోజకవర్గాల్లో విస్తరించిన మైకాను తవ్వుకుని, టన్నుకు ఇంత అని వైసీపీ నేతలకు కప్పం కట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారు. అయితే నెల్లూరు పెద్దారెడ్డి గారు తన భవిష్యత్తు వ్యాపార సంపాదనకు తిరుగులేని స్కెచ్ వేశారట. ఆ ప్రకారంగా ఇకపై మైకాను ఎవరూ వారంతట వారు ఎగుమతి చేసుకునేందుకు వీలు లేకుండా.. దానిని తనకే.. అంటే తాను నియమించిన 'నెల్లూరు కార్పొరేషన్ బెట్టింగురాజా'కే అమ్మేలా అనధికార శాసనం రూపొందించారు.



అనుకున్నట్లుగానే బెట్టింగ్ రాజాకు నాలుగు క్వారీలకు, ఆగమఘాలపై అనుమతి వచ్చేసింది. అంతవరకూ బాగానే ఉంది. కానీ మిగిలిన వారికి మాత్రం ఆరునెల నుంచీ అనుమతులు ఇప్పటికీ రాలేదు. దానితో అనుమతులు రాని వ్యాపారులను బెట్టింగ్ రాజా పిలిచి, 'మీ ఎగుమతులన్నీ నేను చెప్పిన ధరకే ఇచ్చేయండి. లేకపోతే వ్యాపారాలు మానేయండి. ఇవన్నీ కాకపోతే మీ క్వారీలు నాకు ఇచ్చేయండి. నన్ను కాదని ఎవరూ ఏమీ చేయలేరు' అని నిర్మొహమాటంగా బెదిరించారట. ఇవన్నీ రహస్యమేమీ కాదు. మీడియా-సోషల్‌మీడియాలో వచ్చినవే. అయినా ఇప్పటిదాకా చర్యలు లేవు. దానితో 60 ఏళ్ల నుంచి అదే వ్యాపారంలో ఉన్న కమ్మ వ్యాపారులు, జిల్లాలోని టీడీపీ ప్రముఖుల వద్ద తమ గోడు వినిపించుకున్నారట. ఎందుకంటే ప్రతి ఎన్నికల్లో ఆ వ్యాపారులే, ఆ మూడు నియోజకవర్గాల్లోని అభ్యర్ధులకు విరాళాలు ఇస్తుంటారు.

నాయకులు కూడా వ్యాపారులకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరిస్తుంటారు. దానితో వారికి నేతలతో సహజంగానే ఆత్మీయబంధం ఏర్పడింది. అది విని తొలుత ఆశ్చర్యపోయిన టీడీపీ జిల్లా నేతలు, 'మా నెల్లూరు పెద్దారెడ్డి అలాంటివాడు కాదు. చాలా మర్యాదస్తుడ'ని చెప్పి పంపించేశారట. తర్వాత విచారిస్తే.. ఆ వ్యాపారులు చెప్పింది నిజమేనని తెలిసి నోరెళ్లబెట్టారట. దానితో అప్పటివరకూ ఒకరంటే మరొకరికి పడని జిల్లా అగ్రనేతలంతా.. ఈ వ్యవహారంలో ఏకమయ్యారట.

ఒకరకంగా దానిని వారు ప్రతిష్ఠగా తీసుకున్నారు. 60 ఏళ్లుగా చేసుకుంటున్న వ్యాపారాలను తమకే ధారాదత్తం చే యాలని.. లేకపోతే అసలు వ్యాపారాలే చేయవద్దన్న హుకుం వారిని అవమానపరిచింది. వారంతా ఏకం కావడానికి అదో కారణమట! తమ నియోజకవర్గాల్లో తమకు తెలియకుండా సాగిస్తున్న ఈ దందాను అడ్డుకోవాలని, జిల్లా పార్టీ పెద్దలు సూత్రప్రాయ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

దానికంటే ముందు.. సైదాపురం మండలంలో 60 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న కమ్మ వర్గానికి చెందిన వ్యాపారులు ఈ పరిణామాలకు ఖంగుతిన్నారు. నిజానికి దీనిపై కొంతకాలం క్రితం వరకూ పెద్దగా లాభాలు లేకపోయినా, తరాల నుంచి చేస్తున్న వ్యాపారం కావడంతో నష్టాలొచ్చినప్పటికీ డెడ్ రెంట్ కడుతున్నారు. అయితే ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి గిరాకీ వచ్చింది. సెమీ కండక్టర్‌లలో మైకాను వాడతారు. దానితో మైకాను చైనాకు అమ్ముకుని, తమ కష్టాల నుంచి బయటపడవచ్చని వ్యాపారులు ఆశపడ్డారు. కానీ వారు ఒకటి తలచుకుంటే, 'నెల్లూరు పెద్దారెడ్డి'గారు 'బెట్టింగ్ రాజా' రూపంలో మరొకటి తలచారు. దానితో వారి ఆశలు ఆవిరయ్యాయి.

దీనిపై తే ల్చుకునేందుకు మైనింగ్ శాఖ మంత్రి వద్దకు వెళితే.. తానేమీ చేయలేనని చేతులెత్తేశారట. అయితే ఇందులో తమకు ఎలాంటి అధికారాలు లేవని, మీరు నెల్లూరు బెట్టింగ్ రాజాతో మాట్లాడుకోమని, మంత్రిగారి పేషీలో ఓ కీలక అధికారి తత్వం బోధపరిచారట.

దానితో ఇక్కడ తమకు కులం కూడా పనిచేయలేదని, డబ్బే శాసిస్తోందని తెలుసుకుని, తెల్లముఖం వేసుకుని బయటకొచ్చారట. ఇదంతా నెల్లూరు పెద్దారెడ్డికి అప్పగించారని, ఆయన తన ప్రతినిధిగా నెల్లూరు బెట్టింగ్ రాజాను నియమించడంతో, ఏం చేసినా ఆయనను శరణువేడాల్సిందేనని తెలుసుకున్నారట.

కాగా ఈ మొత్తం వ్యవహారంలో 5 వేల కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. 180 వరకూ మైకా గనులున్న ఈ ప్రాంతంపై అధికారంలో ఏ పార్టీ ఉంటే వారిదే పట్టు. ఏడాదికి 5 వేల కోట్ల ఆదాయం వస్తుందని ఒక అంచనా.

ఇదిలాఉండగా మైనింగ్ శాఖ మంత్రి పేషీలో పనిచేసే ఓ కీలక అధికారితో, ఈ వ్యాపారం చేస్తున్న ఓ రెడ్డిగారు, హైదరాబాద్‌లో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నట్లు వ్యాపారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ్యవహారంలో అధికారిని నెల్లూరు బెట్టింగ్ రాజా ఎక్కువ సంతృప్తిపరిచారన్న ప్రచారం లేకపోలేదు.

కేవలం ఎన్నికలకు నెలరోజుల ముందు పార్టీలో చేరిన నెల్లూరు బెట్టింగ్ రాజాకు, ఏకంగా నాలుగు క్వారీలు అధికారికంగా దక్కించుకున్నారంటే, ఆయన వెనక ఎవరూ లేకుండా ఇది జరగన్నది మెడపై తల ఉన్న ఎవరికైనా అర్ధమవుతుందని టీడీపీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే ఇలాంటి దందాల వల్ల పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందన్నది కార్యకర్తల ఆవేదన. ఎంతోకష్టపడి జగన్‌తో పోరాడి సాధించుకున్న అధికారం నిలబెట్టుకునే బదులు.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి, వ్యాపారం చేసుకునే వారికి పార్టీని అప్పగిస్తే ప్రజల్లో పోయేది, పార్టీ పరువు-చంద్రబాబు ప్రతిష్ఠ మాత్రమేనంటున్నారు.

## పీఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలి

**- డిప్యూటీ సీఎంకు గురుకులాల్లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విన్నపం**

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, గెస్ట్ లెక్చరర్లు మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ని కలిసి తమ సమస్యలు చెప్పుకొన్నారు. 15 ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న తమను కాంట్రాక్టు లెక్చరర్లుగా మార్పు చేసి 2022 పీఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. శాంక్షన్డ్ పోస్టుల్లోనే తాము ఏళ్ళ తరబడి పని చేస్తున్నామని, అతి తక్కువ జీతాలతో ఇస్తూ తమ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పట్ల పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. పూర్తి పరిశీలన నిమిత్తం సంఘం నాయకులను ప్రత్యేకంగా పిలిచి మాట్లాడారు.

# ఉద్యోగులను రోడ్డున పడేసిన కూటమి మద్యం పాలసీ!

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

**ఏపీ సచివాలయం వద్ద మద్యం ఉద్యోగుల ఆందోళన**

**అమరావతి, మహానాడు:** ప్రభుత్వ నూతన మద్యం పాలసీ తో తాము రోడ్డున పడ్డామని తమకి ఉద్యోగ భద్రత కల్పించి, మాకు మా కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఏపీ బెవారేజర్స్ కార్పొరేషన్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం ఏపీ సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన పాలసీ ప్రవేశపెట్టినప్పటికీ ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో తాము ఎక్కడ కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించలేదు అని గుర్తు చేశారు. నూతన మద్యం పాలసీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఆవేదన వ్యక్తం చేశారు.

తాము ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరెజెస్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో అహర్నిశలు కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయాన్ని అందించామని.. అంతేగాక కరోనా వైరస్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన క్లిష్ట పరిస్థితుల్లో కూడా తాము రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని ప్రాణాలకు తెగించి ఉద్యోగాలు చేశామన్నారు.

అలాంటి తమను గత అక్టోబర్ నెలలో ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా అన్యాయంగా తొలగించడం భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత ఐదేళ్లుగా పనిచేసిన తమను గుర్తించి ఇతర శాఖల్లో ఉన్నటువంటి ఖాళీల్లో తమకి ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.




అంతకముందు జనసేన కేంద్ర కార్యాలయంలో కూడా జనవాణి కార్యక్రమంలో కూడా పాల్గొన్ని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ నాయకులు సూర్య, కోటేశ్వరరావు, శివ, గడ్డం అవినాష్, సాకిరి రాజేష్, అచ్యుత్ రావ్, బి.సతీష్, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసిన ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ నాయకులు, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసిన ఉద్యోగులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 04, డిసెంబర్ 2024 ||

## సంచారి సంచారి... ఎటువైపో నీ దారి

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన సినిమా 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న థియేటర్లలోకి వస్తుందీ సినిమా. టైటిల్ సాంగ్ 'సారంగో సారంగో...' కొన్ని రోజుల క్రితం విడుదలైంది. రెండో పాట 'సంచారి...'ని విడుదల చేశారు.



'సంచారి సంచారి... ఎటువైపో నీ దారి
చిరునామా లేని లేఖలా... చెలి కాటుక చీకటి రేఖలా'

అంటూ సాగిన ఈ గీతాన్ని 'సరస్వతీపుత్ర' రామజోగయ్య శాస్త్రి రాశారు. వివేక్ సాగర్ స్వరపరిచిన అందమైన బాణీకి సంజిత్ హెగ్డే గాత్రం తోడు కావడంతో పాటలో విరహ వేదన అందంగా ఆవిష్కృతం అయ్యింది.

'సంచారి సంచారి...' పాట గురించి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ... "ఎటువంటి కథలోనైనా భావోద్వేగం లేకపోతే ఆ కథకు పరిపూర్ణత ఉండదు, 'సారంగపాణి జాతకం' లాంటి పూర్తి నిడివి హాస్యరస చిత్రంలో కూడా! ముఖ్యంగా 'సారంగపాణి జాతకం' సినిమాలో ప్రధానమైన అంశం ప్రేమ.

## గోదారిగట్టుతో 'సంక్రాంతికి వస్తున్నాం'

విక్టరీ వెంకటేష్, ఐశ్వర్యరాజేష్ జంటగా నటిస్తున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్లు మేకర్స్ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ విడుదల చేయడంతో ప్రారంభమయ్యాయి. గోదారి గట్టు లీడ్ పెయిర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంటగా అలరించిన రొమాంటిక్ ట్రాక్. భాస్కరభట్ల రచించిన ఈ పాట భార్యాభర్తల మధ్య చిలిపి సరదాలని అందంగా ప్రజెంట్ చేసింది. వారు షేర్ చేసుకునే ఆప్యాయత, ప్రేమను ప్రదర్శిస్తూనే, ఒక బాండింగ్ లో హ్యుమరస్ ఆర్గ్యుమెంట్స్ ని హైలైట్ చేస్తుంది. జానపదాన్ని టచ్ చేస్తూ.. ఈ పాటని భీమ్స్ సిసిరోలియో అద్భుతంగా కంపోజ్ చేశారు. రమణ గోగుల యూనిక్ స్టయిల్ మెలోడీకి అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. మధు ప్రియ మెస్మరైజ్ చేసే వాయిస్ పాట ఆకర్షణను మరింత పెంచింది. ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి మరో హీరోయిన్ గా నటిస్తున్నారు.





## హైదరాబాద్ నడిబొడ్డున

# పుష్ప వైల్డ్ ఫైర్ జాతర


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా డిసెంబర్ 5వ తేదీన భారీ అంచనాలతో పుష్ప 2 ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో జంటగా నటిస్తూ సుకుమార్ దర్శకత్వంలో దేవిశ్రీ ప్రసాద్ సంగీత అందిస్తున్న చిత్రం ఇది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఎలమంచిలి నిర్మాతలుగా సునీల్, ఫహాద్ ఫాసిల్, జగపతి బాబు, రావు రమేష్, అనసూయ భరద్వాజ్, ధనుంజయ తదితరులు కీలకపాత్ర పోషిస్తూ పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్ తో ఈ చిత్రం రానుంది. ఇప్పటికే ఈ చిత్ర టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో మెప్పించాయి. ఇప్పుడు హైదరాబాదులో ఈ చిత్ర ఈవెంట్ జరుగుతుండగా ఎన్నడూ లేని విధంగా సుమారు 1000 మంది పోలీసులు ఈవెంట్ కు బలగంగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా పుష్ప వైల్డ్ ఫైర్ జాతరలో అల్లు అర్జున్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. పుష్ప1 పూర్తయ్యేప్పటికీ పుష్పా 2 కథను వినలేదు. కానీ పూర్తిగా నమ్మకం ఉంది పుష్ప 2 అస్సలు తగ్గేదేలే అని. ఇక్కడికి వచ్చేసాను ప్రతి ఒక్కరికి నా థాంక్స్. మూడు సంవత్సరాల క్రితం ఇదేవిధంగా పుష్ప 1 సినిమాకు ఫంక్షన్ చేశాం. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఇలా కలుస్తున్నాం. నా ఆర్మీగా నేర్పించుకునే నా ఫాన్స్ అందరికీ లవ్ యు. ముందుగా మా నిర్మాతలు మైత్రి నవీన్ కి, మైత్రి రవికి ధన్యవాదములు. వీళ్ళు కాకుండా ఇంకా ఏ నిర్మాతలు అయినా ఈ సినిమా తీయగలిగే వారు కాదు. మమ్మల్ని నమ్మి ఈ సినిమాపై కోట్లు ఖర్చు పెట్టినందుకు వారికి థాంక్స్. అలాగే మైత్రి మూవీ మేకర్స్ సీఈఓ చెర్రీకి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా రెండు పార్ట్స్ కలిపి ఐదు సంవత్సరాలు జీవితాన్ని ఇచ్చిన అందరి గురించి మాట్లాడాలి. ఈ చిత్రం కోసం పనిచేసిన టెక్నీషియన్స్ లో ముందుగా డిఓపి కూబాకి, ఆర్ట్ డైరెక్టర్స్ కి, కొరియోగ్రాఫర్స్ కి పేరుపేరునా ధన్యవాదాలు. అలాగే సినిమా కోసం పని చేసిన ఫైట్ కొరియోగ్రాఫర్స్, చంద్రబోసుకి, ఇతర భాషలలో లిరిక్స్ రాసిన అందరికీ థాంక్స్. అలాగే నా స్నేహితుడు దేవిశ్రీ ప్రసాద్ గురించి నేను ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఎందుకంటే మా జర్నీ 20 ఏళ్ల నుండి ఉంది. నీకు చాలా థాంక్స్. అలాగే ఈ సినిమాలో పనిచేసిన ఆర్టిస్టుల గురించి చెప్పాలి. ముందుగా ఫహద్ ఫజల్ ఎంతో అద్భుతంగా నటించారు. సినిమాలో ఫస్ట్ హాఫ్ పూర్తయిన తర్వాత ఆయన నటన గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. కేరళ వారు అంతా ఆయనను చూసి గర్వపడే విధంగా నటించారు. అలాగే ఈ సినిమాలో నటించిన రావు రమేష్ , సునీల్, అనసూయ తదితరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ పర్ఫార్మ్ చేసిన శ్రీలీల ఈ జనరేషన్ లో తెలుగు వారందరూ ఆదర్శంగా తీసుకునే విధంగా ఉంటుంది. తెలుగు వారంతో గర్వించే స్థాయికి మమ్మల్ని తీసుకుని వెళ్లాలని నేను కోరుకుంటున్నాను. అలాగే ఐదు సంవత్సరాల నుండి నాతో కలిసి పనిచేసిన రష్మిక గురించి ప్రత్యేకంగా చెప్పాలి. తను కాకుండా ఇంకా వేరే వారైతే ఈ ఐదు సంవత్సరాలు ఎలా గడిచేదో కూడా నాకు తెలియదు. రెండు రోజులపాటు కనీసం నిద్ర కూడా లేకుండా ఒక్క నిమిషం కూడా లేట్ చేయకుండా పీలింగ్స్ సాంగ్ కోసం పనిచేస్తుంది. తన కళ్ళను చూసి ఆశ్చర్యపోయిన నేను నిద్రపోయావా అని అడిగితే తను లేదు అంది. అది చూసి నాకు ఎంతో బాధ వేసింది. తను అంత ప్రొఫెషనల్ గా ఈ సినిమా కోసం పనిచేస్తుంది. ఈ సినిమా నీకు చాలా గొప్ప పేరు తీసుకుని కోరుకుంటున్నాను. ఇలాంటి అమ్మాయిలతో కలిసి పని చేయాలి అనిపించేలా పని చేశావు. సుకుమార్ గురించి చెప్పాలి అంటే పుష్ప అనేది సుకుమార్ సినిమా. ఈయనను చూసి ఇంత గొప్ప డైరెక్టర్ తెలుగులో ఉన్నాడా అనుకునేలా పనిచేస్తారు. సినిమాను ప్రమోట్ చేయడం కోసం మేము దేశమంతా తిరుగుతుంటే ఆయన మాత్రం సినిమా ఇంకా బాగా వచ్చేలా చేయడానికి కష్టపడుతూనే ఉన్నారు. ఈ సినిమా కోసం అందరూ కష్టపడ్డారు అనడం కంటే తమ జీవితాలను పెట్టేసారు అనడం కరెక్ట్. సుకుమార్ గారు లేకుండా ఇది జరిగేదే కాదు. ఆయన లేకుండా మేము లేము. జీవితంలో అందరూ తమ ఐదు సంవత్సరాల కాలాన్ని ఆయనను నమ్మి పెట్టాము. ఆయన నాతో కలిసి ఆర్య సినిమా చేయకపోతే నేను లేను. ఈ సినిమా నాకోసం ఆడాలని నేను ఎప్పుడు అనుకోలేదు. కానీ మూడుసార్లు మాత్రం ఈ సినిమా ఆడాలనుకున్నాను. సుకుమార్ కష్టం చూసి అనుకున్నాను. ఈ సినిమా కోసం మూడు సంవత్సరాలు కష్టపడిన చిత్ర బృందం కోసం సినిమా ఆడాలి అనుకున్నాను. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు వచ్చినప్పుడు తెలుగువారు ఎంతో గర్వించారు.

ఆ తర్వాత పుష్ప సినిమాతో అంతే స్థాయిలో ఉండటంతో తెలుగువారి కోసం ఈ సినిమా ఆడాలి అనుకున్నాను. ఈ సినిమా కోసం మా బెస్ట్ ఇచ్చేసాము. నేను ఇప్పుడు ఈ సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువ అనిపిస్తుంది. డిసెంబర్ 5వ తేదీన మీకు సినిమా చూశాక ఆ విషయం అర్థమవుతుంది. సుకుమార్ మాట్లాడేటప్పుడు నేను చాలా ఎమోషనల్ అయిపోయాను. దేశవ్యాప్తంగా అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను చూడబోతున్న ప్రేక్షకులందరికీ చెప్తున్నాను, సినిమా తీసింది మేము అయినా తీసింది మీకోసం. ఇది మా గొప్పతనం కాదు, మీ ఆదరణ. ప్రపంచవ్యాప్తంగా సుమారు 12 వేలకు పైగా స్క్రీన్ లలో 80 పైగా దేశాలలో ఈ సినిమా విడుదల కాబోతుంది. ఆరు భాషలలో ఓ పండగ వాతావరణం ఉండబోతుంది. దీనికి ఎంతో గర్విస్తున్నాను.

## డిసెంబర్13న 'మిస్ యు'

హీరో సిద్దార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 13న గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటించారు. లవ్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దార్థ్ మునుపటిలా తనలోని రొమాంటిక్ వైబ్స్ చూపించబోతున్నాడు. అదే విధంగా ఈ చిత్ర కథ ఫీల్ గుడ్ కంటెంట్ తో ఉండబోతోంది. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమ.. ప్రేమలో ఉన్న బలహీనతల చుట్టూ ఈ చిత్ర కథ ఆకట్టుకునే విధంగా ఉంటుంది. బ్రేకప్ తర్వాత కూడా ప్రేమ ఎంత బలంగా మారుతుందో అని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో జెపి, పోన్వన్నన్, బాల శరవణన్, కరుణాకరన్ లాంటి నటులు నటించారు. జిబ్రాన్ సంగీతం అందించారు. కేజీ వెంకటేష్ సినిమా టోగ్రాఫర్ గా వ్యవహరించారు. సంగీతంతో పాటు సినిమాలోని విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉంటాయి అని చిత్ర యూనిట్ తెలిపింది. తెలుగుతో పాటు తమిళ్ లో కుడా డిసెంబర్ 13న రిలీజ్ అవుతున్న మిస్ యు చిత్రాన్ని ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూషన్ చేస్తోంది.






## "ది ప్రైడ్ ఆఫ్ భారత్ ఛత్రపతి శివాజీ మహారాజ్" యాక్షన్ డ్రామా

'కాంతారా' సినిమా ద్వారా పేరుగాంచిన రిషబ్ శెట్టి, వరుసగా కాంతారా 2 (2025), జై హనుమాన్ (2026), మరియు ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్ (2027) వంటి మెగా చిత్రాలలో భాగమైన ఏకైక నటుడిగా నిలిచాడు. ఈ మహోన్నత లైనప్‌తో, రిషబ్ శెట్టి భారతీయ చలనచిత్రంలో ప్రముఖ నటునిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు, జీవితం కంటే పెద్ద కథలను వెండితెరపైకి తీసుకువస్తున్నాడు. ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్ (2027) కోసం అతను మేరీకోమ్, సర్బ్‌జిత్, వీర్ సావర్కర్, రాంలీలా, బాజీరావ్ మస్తానీ, & షార్ట్ ఫిల్మ్ సఫేద్ వంటి దిగ్గజ చిత్రాల వెనుక ఉన్న సృజనాత్మక మేధావి సందీప్ సింగ్ తో జతకట్టాడు. ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్ (2027) చారిత్రాత్మక ఇతిహాసానికి సందీప్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, రిషబ్ శెట్టి లెజెండరీ యోధుని పాత్రకు ప్రాణం పోయనున్నాడు. అద్భుతమైన విజువల్స్, ఆకట్టుకునే విఎఫ్ఎక్స్ మరియు మరపురాని సంగీతం కలిగి ఉన్న ఈ భారీ చిత్రం, మునుపెన్నడూ చూడని స్థాయిలో యాక్షన్‌ను అందిస్తుంది.


## సుకుమార్ ప్రశంసలతో "ది గర్ల్ ఫ్రెండ్" టీజర్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. టీజర్ చూసిన సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ పుష్ప 2 ఈవెంట్ లో అప్రిషియేట్ చేశారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ– డైరెక్టర్ రాహుల్ "ది గర్ల్ ఫ్రెండ్" టీజర్ చూపించాడు. రశ్మిక పర్ ఫార్మెన్స్, క్లోజప్ షాట్స్, ఎక్స్ ప్రెషన్స్ చాలా బాగున్నాయి. రాహుల్ తన యాక్టర్స్ ను బాగా సెలెక్ట్ చేసుకుంటాడు అని అన్నారు.



# ఇద్దరూ ఒకే దారిలో...?

టాలీవుడ్ టాప్ హీరోలు అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ మధ్య సాన్నిహిత్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇప్పటి వరకూ వీరిద్దరూ స్క్రీన్ షేర్ చేసుకోలేదు కానీ, రియల్ లైఫ్ లో మాత్రం వీరిద్దరూ మంచి ఫ్రెండ్స్. ఇద్దరూ ఒకరినొకరు 'బావా బావా' అని ప్రేమగా పిలుచుకుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఒకరి మీద ఒకరికి ఉన్న అనుబంధాన్ని స్నేహ బంధాన్ని చాటుకున్నారు. ఇక వీరిద్దరి సినీ ప్రయాణంలో కొన్ని సిమిలారిటీస్ కనిపిస్తాయి. లెజెండరీ నటుడు నందమూరి తారక రామారావు మనవడిగా, హరికృష్ణ కుమారుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు జూనియర్ ఎన్టీఆర్. దిగ్గజ హాస్య నటుడు అల్లు రామలింగయ్య మనవడిగా, అగ్ర నిర్మాత అల్లు అరవింద్ తనయుడిగా మెగా ఫ్యామిలీ సపోర్టుతో ఇండస్ట్రీలో హీరోగా ఎంట్రీ ఇచ్చారు అల్లు అర్జున్. అయితే తారక్, బన్నీ ఇద్దరూ ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ తో వచ్చినప్పటికీ.. తమ కష్టంతోనే స్టార్ హీరోల స్థాయికి వచ్చారు. టాలీవుడ్ స్టార్స్ నుంచి పాన్ ఇండియా స్టార్స్ గా ఎదిగారు.



అల్లు అర్జున్, ఎన్టీఆర్ లు సొంతంగా తమకంటూ ఓ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. అయితే సినిమా సినిమాకీ తమ రేంజ్ పెంచుకుంటూ పోతున్న వీరిద్దరిపై సోషల్ మీడియాలో కాస్త ఎక్కువగానే నెగెటివిటీ కనిపిస్తుంది. వాళ్ళ సినిమాలు రిలీజ్ అవుతున్నప్పుడు విపరీతంగా ట్రోల్స్ చేస్తుంటారు. వాంటెడ్ గా సినిమాల మీద తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంటారు. ఒక్కోసారి వీరి చిత్రాలను బాయ్ కాట్ చేయాలని, ఎవరూ ఆ సినిమాలను చూడొద్దు అంటూ నెగిటివ్ హ్యాష్ ట్యాగ్స్ తో నెట్టింట ట్రెండ్ కూడా చేస్తుంటారు. ఇలాంటి విషయాల్లో తారక్, బన్నీ ఇద్దరూ ఒక విధమైన ప్రాబ్లమ్ ను ఎదుర్కొంటున్నారు. పెద్ద సినీ బ్యాగ్రౌండ్ తో వచ్చి, ఇతరత్రా కారణాలతో తమ ఫ్యామిలీ హీరోల పేర్లను ప్రస్తావించకపోవడం వల్లనే సోషల్ మీడియాలో తారక్, అల్లు అర్జున్ లపై నెగటివిటీ పెరిగిపోతున్నట్లు కొందరు నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. నందమూరి ఫ్యామిలీలో బాబాయ్ బాలకృష్ణ, అబ్బాయ్ ఎన్టీఆర్ ల మధ్య దూరం పెరిగినట్లు ఎప్పటి నుండో రూమర్లు వినిపిస్తున్నాయి. దీనికి తగ్గట్టుగానే వీరిద్దరూ గత కొన్నాళ్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలి కాలంలో వీరిద్దరూ ఒకే వేదికను పంచుకున్న సందర్భాలు కూడా లేవు. సినిమా ఫంక్షన్లలో తన తాతను తలచుకునే తారక్.. బాలయ్య పేరును మాత్రం ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ఓ వర్గం కావాలని ఎన్టీఆర్ మీద విమర్శలు చేస్తున్నారు. మరోవైపు మెగా, అల్లు కుటుంబాల మధ్య అంతా సవ్యంగా లేదనే పుకార్లు కూడా చాన్నాళ్లుగా వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ గతంలో ఓ ఈవెంట్ లో 'చెప్పను బ్రదర్' అంటూ పవన్ కళ్యాణ్ పేరును చెప్పకపోవడంపై మెగా ఫ్యాన్స్ ఎంత రచ్చ చేశారో మనం చూశాం. అప్పటి నుండి ఇరు వర్గాల మధ్య ఫ్యాన్ వార్స్ జరుగుతూనే ఉన్నాయి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్
బుధవారం 04, డిసెంబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

